KR TV
# మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి: 01 | సంచిక 202 | మంగళవారం 24 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-




## మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్..

### భయపడేది లేదు : ఎంపీ రఘునందన్‌రావు


2లో

చంపేస్తామంటూ మావోయిస్టు పేరుతో వచ్చిన బెదరింపు కాల్ కు భయపడేది లేదని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ కూడా ఇలాంటి బెదిరింపు కాల్స్ కు ఆందోళనకు గురికాబోమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. తనను చంపేస్తామంటూ మధ్యప్రదేశ్ మావోయిస్టుల పేరుతో వచ్చిన ఫోన్ కాల్ నేపథ్యంలో ఆయన తాజాగా ఓ వీడియోను రిలీజ్ చేశారు. మధ్యప్రదేశ్ పీపుల్స్ వార్ మావోయిస్టు పేరుతో ఇవాళ బెదిరింపు కాల్ వచ్చిందని రఘునందన్ రావు అన్నారు.

## అంతరిక్షంలోకి తెలుగమ్మాయి..


2లో

ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లాలోని పాలకొల్లుకు చెందిన 23 ఏళ్ల యువతి జాహ్నవి దంగేటి అంతరిక్షంలోకి అడుగుపెడుతున్న భారతీయ మహిళగా ఘనత సాధించనుంది. అమెరికాకు చెందిన ప్రైవేట్ అంతరిక్ష పరిశోధనా సంస్థ టైటాన్ స్పేస్ ఇండస్ట్రీస్ (TSI) చేపట్టిన టైటాన్ స్పేస్ మిషన్ కోసం ఆమె Astronaut Candidate (ASCAN)గా ఎంపికయ్యారు. ఈ ప్రతిష్ఠాత్మక మిషన్‌కు NASA మాజీ వ్యోమగామి, రిటైర్డ్ కల్నల్ విలియం మెక్ ఆర్థర్ జూనియర్ నాయకత్వం వహించనున్నారు.



# ఫోన్ ట్యాపింగ్ ఎలా జరిగింది?
# ఎవరు బాధ్యులు?

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వేగం పెంచిన సిట్
- ప్రభాకర్ రావు – ప్రణీత్ రావులను ఎదురెదురుగా విచారించనున్న సిట్
- ఉపఎన్నికల సమయంలో భారీగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని సిట్ నిర్ధారణ
- రివ్యూ కమిటీపై అనుమానాలు – వేల ఫోన్ నెంబర్ల పంపకంపై సిట్ దర్యాప్తు
- శాంతకుమారి, రఘునందన్ రావుల స్టేట్‌మెంట్లను రికార్డ్ చేసిన సిట్
- 2018, 2023 ఎన్నికల సమయంలో ట్యాపింగ్ ద్వారా డబ్బు ప్రవాహంపై సమాచార సేకరణ ఆరోపణలు
- రెవెన్యూ, పోలీస్ అధికారుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్టు బయటపడిన సంచలనం

2లో

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఒక్కొక్కటిగా కీలక విషయాలు బయటకు వస్తున్నాయి.. ట్యాపింగ్ ఎలా చేస్తారు.. ఎప్పుడు చేశారనే విషయాలు బయటకు వస్తున్నాయి.. రివ్యూ కమిటీ కి చైర్మన్ గా ఉన్న మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారితో పాటు జిఐడి పొలిటికల్ సెక్రటరీ స్టేట్‌మెంట్లను పోలీసులు రికార్డ్ చేశారు.. మూడు ఉప ఎన్నికల సందర్భంగా పెద్ద ఎత్తున ట్యాపింగ్ కు పాల్పడ్డట్టు సిట్ తేల్చింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక విషయాలు బయటకి వస్తున్నాయి.. ఫోన్ ట్యాపింగ్ ఎలా జరిగింది? ఎలా చేశారు? ఎవరు దీనికి బాధ్యులు అనేదానిమీద సిట్ సమగ్రంగా దర్యాప్తు చేస్తుంది.. ఇప్పటికే దీనికి సంబంధించి కీలక సూత్రధారి అయిన ప్రణీత్ రావ్ ని 9 సార్లు విచారించింది..

అదే మాదిరిగా ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావుని ఐదు సార్లు విచారించింది.. వీళ్ళ దగ్గర నుంచి విడివిడిగా ఇప్పటివరకు స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు.. అయితే ఇద్దరిని కలిపి ఒకేసారి విచారించాలని సిట్ ఒక నిర్ణయానికి వచ్చింది.. ఎందుకంటే ఇద్దరు చెప్తున్న వాదనలు వేరువేరుగా ఉన్న నేపథ్యంలో ప్రభాకర్ రావు ప్రణీత్ లను ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారణ జరిపి స్టేట్మెంట్ రికార్డ్ చేయాలని సిట్ భావిస్తుంది.. ఇప్పటివరకు ఇద్దరు చెప్పిన స్టేట్‌మెంటును రికార్డు చేశారు.. అయితే ఇద్దరు వేరు వేరు తమ వాదనలు చెప్పుకుంటూ వచ్చారు ..ఈ వాదనలను బలం చేకూర్చేందుకు ఇద్దరిని కలిపి విచారించారని సిట్ నిర్ణయం తీసుకుంది.. మరోవైపు ప్రతి రెండు నెలలకు ఒకసారి జరిగే రివ్యూ కమిటీ కీ ప్రభాకర్ రావు పెద్ద ఎత్తున ఫోన్ నెంబర్లు ఇవ్వడం జరిగింది.

ఈ ఫోన్ నెంబర్లను ఎవరు తయారు చేశారు.. ఎవరు ఫోన్ నెంబర్లను ప్రభాకర్ రావుకి ఇచ్చారని విషయాన్ని తేల్చే పనిలో సిట్ ఉంది.


## నేడు రైతు భరోసా పండుగ సంబరాలు చేసుకుందాం..

### డిప్యూటీ సీఎం భట్టి..


2లో

రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు.

## డ్రగ్స్ కేసులో నటుడు శ్రీరామ్ అరెస్ట్


2లో

కోలీవుడ్ హీరో శ్రీరామ్ మాదకద్రవ్యాల కేసులో అరెస్ట్ కావడం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర కలకలం రేపింది. తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితుడైన ఆయనను చెన్నై పోలీసులు ఈరోజు అదుపులోకి తీసుకున్నారు. ఏఐఏడీఎంకే మాజీ నేత ప్రసాద్ నుంచి శ్రీరామ్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ అరెస్ట్ జరిగింది.

## రప్పా రప్పా

### జైలులో వేయాలి: ధర్మపురి అరవింద్




2లో

బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ నేతలను రప్పా రప్పా జైలులో వేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఓటమి తప్పదన్నారు. ఆ ఎన్నికల్లో హరీష్ రావు తప్ప ఎవరూ విజయం సాధించరని ఎంపీ ధర్మపురి అరవింద్ జోస్యం చెప్పారు.

### రైతు భరోసా రెండు సార్లు ఎగ్గొట్టినందుకు

## కాంగ్రెస్ సంబరాలా ..?

- రూ. 15 వేలు అంటూనే రూ. 12 వేలు ఇవ్వడం ఏ న్యాయమో?
- రైతులకు బేడీలు, ఎరువుల కొరత.. ఇదేనా రేవంత్ ప్రేమ?
- కేసీఆర్ 11 సార్లు రైతు బంధు ఇస్తే ఎలాంటి ఉత్సవాలు చేయలేదు..
- పథకాలన్నీ అర్థాంతరంగా, పాలన గాలికి.. రేవంత్ పై హరీష్ రావు మండిపాటు


2లో

వానాకాలం పంటకు రైతులు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి ఖాతాల్లో జమచేస్తోంది. రైతులకు డబ్బులు అందడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ నేడు రైతు భరోసా సంబరాలు నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ రైతు భరోసా సంబరాలపై హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టినందుకు సంబరాలు చేయాలా?.. రూ. 15 వేలు ఇస్తానని చెప్పి రూ. 12 వేలు ఇస్తున్నందుకు సంబరాలు చేయాలా..? రైతు భీమా, రుణ మాఫీ, పంటల బీమా చేయనందుకా, సన్న వడ్లకు బోనస్ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేయాలా అని ప్రశ్నించారు.


## లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కిన జీహెచ్‌ఎంసీ ఏఈ


2లో

తెలంగాణ వ్యాప్తంగా వరుసగా ఏసీబీ అధికారులు రైడ్స్ చేస్తూ లంచగొండి అధికారులను అరెస్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఎంత మందిని అరెస్ట్ చేసిన కొంత మంది అధికారుల తీరు మాత్రం మారట్లేదు. ఇంకా టేబుల్ కింద చేయి చాపుతూనే ఉన్నారు. తాజాగా మరో అధికారిని లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కింది. రూ.15 వేలు లంచం తీసుకుంటూ జీహెచ్‌ఎంసీ ఏఈ మనీషా ఏసీబీకి చిక్కింది.

## నేటి మాట

ఆహారం రుచిగా లేదని ఫిర్యాదు చేసే ముందు తినటానికి ఏమీలేని పేదల గురించి ఆలోచించు




\- మదర్ థెరిస్సా

## పంచాయతీ ఎన్నికలకు నెల రోజుల టైం ఇవ్వండి

### : హైకోర్టులో ప్రభుత్వం

ఎన్ని రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామన్న ప్రభుత్వం ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదన్న నిలదీసింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నల్గొండ జిల్లా మాజీ సర్పంచ్ లతో పాటు దాఖలైన మొత్తం ఆరు పిటిషన్లపై ఇవాళ తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. 2024 ఫిబ్రవరి 1వ తేదీతో తెలంగాణలో సర్పంచ్ ల పదవీ కాలం ముగిసిపోగా ఎంపీటీసీ సభ్యుల పదవీ కాలం 2024 జులై 5తో పూర్తయింది. నిబంధనల ప్రకారం ఆరు నెలలలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని తెలంగాణ హైకోర్టులో గతంలో పిటిషన్లు దాఖలు కాగా వీటిపై ఇదివరకు సైతం వాదనలు జరిగాయి.


2లో

- ఎన్నికలు జరపకపోవడంపై హైకోర్టు ప్రశ్నలు – సమయమివ్వాలంటూ ప్రభుత్వం విజ్ఞప్తి
- ఎన్నికల నిర్వహణకు రెండు నెలల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం వినతి
- పంచాయతీ ఎన్నికలపై హైకోర్టులో వాదనలు ముగింపు –తీర్పు రిజర్వ్
- 'ఎన్నికలు పెట్టండి లేదా పాతవారినే కొనసాగించండి' –హైకోర్టులో పిటిషనర్ల డిమాండ్

## వారితో కూర్చుని మీ విలువ తగ్గించుకోవద్దు..

బలహీన వర్గాల కోసం విద్యార్థి ఉద్యమాలు చేపట్టిన పెద్దన్న, ఎంపీ ఆర్.కృష్ణయ్య అంటే మాకంతా గౌరవం ఉందని, పదేళ్లు అధికారంలో ఉండి బీసీలకు న్యాయం చేయని కవిత వంటి వారితో కూర్చుని మీ గౌరవాన్ని తక్కువ చేసుకోవద్దని అన్నారు.


2లో

## ఫోన్ ట్యాపింగ్ ఎలా జరిగింది? ఎవరు బాధ్యులు?

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా మావోయిస్టుల సానుభూతిపరులు అనుచరులు అంటూ వేల కొద్ది ఫోన్ నెంబర్లను రివ్యూ కమిటీకి ప్రభాకర్ రావు ఇచ్చాడు.. అయితే ప్రభాకర్ రావు ఇచ్చిన ఫోన్ నెంబర్లను రివ్యూ కమిటీ ఎలాంటి పరిశీలన చేయకుండా కేంద్ర టెలికం శాఖకు పంపించినట్లు భావిస్తుంది.. ఇందులో భాగంగా రివ్యూ కమిటీలో ఉన్న సభ్యులను వరుసగా సిట్ విచారణ చేస్తుంది.. ఇందులో భాగంగా మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారితో పాటు జిఐడి పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావుల స్టేట్‌మెంట్లను సిట్ రికార్డ్ చేసింది..

రివ్యూ కమిటీ లో అసలు ఏం జరుగుతుంది.. ఎలా ఫోన్ నెంబర్లని కేంద్ర కమ్యూనికేషన్ శాఖకు పంపిస్తారు.. రివ్యూ కమిటీకి ప్రభాకర్ రావు ఇచ్చిన ఫోన్ నెంబర్లను వెరిఫై చేస్తారా.. లేదా ప్రతిసారి ఎన్ని ఫోన్ నెంబర్లను రివ్యూ కమిటీకి ప్రభాకర్ రావు ఇచ్చాడు.. దీనిపైన చర్చ జరిగిందా ఎవరి ఫోన్ లు అని చెప్పి రివ్యూ కమిటీకి ప్రభాకర్ రావు ఇచ్చాడు అనే దానిమీద ప్రశ్నల పరంపరను కొనసాగించారు.. గత ప్రభుత్వ హయాంలో మూడు ఉప ఎన్నికలు జరిగాయి ..హుజురాబాద్ మునుగోడు దుబ్బాక ఉప ఎన్నికలు జరిగాయి.. ఈ ఉప ఎన్నికల సందర్భంగా ప్రత్యర్థులకు సంబంధించిన ఫోన్ నెంబర్లను పెద్ద మొత్తంలో ట్యాపింగ్ చేసినట్లు బయటపడింది..

అంతేకాకుండా అక్కడ పనిచేస్తున్న రెవెన్యూ పోలీస్ అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు.. కింది నుంచి పై స్థాయి వరకు ఉన్న పోలీస్ అధికారుల ఫోన్లను ట్యాప్ చేసి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకున్నారు ..ఎవరైనా అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తే వారిపైన బదలీ వేశారు.. 2018 సాధారణ ఎన్నికల సమయంలో కూడా పెద్ద ఎత్తున ట్యాపింగ్ కు పాల్పడ్డట్టు బయటపడింది.. ఎందుకంటే ఆ సమయంలో ప్రతి పార్టీలో సంబంధించిన డబ్బులు పెద్ద ఎత్తున పట్టుకోవడం జరిగింది.. అది కూడా హైదరాబాద్ నుంచి రవాణా అవుతుంటే పట్టుకొని హవాలా డబ్బు అంటూ ఐటీ శాఖకు అప్పగించారు..

ఎప్పటికప్పుడు డబ్బు రవాణా మీద దృష్టి పెట్టి ఆమెరకు సమాచారాన్ని టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ కి అందించాడు.. రాధా కిషన్ తన టీముని రంగంలోకి దించి ఆ డబ్బులు పట్టుకొని హైదరాబాద్ పోలీస్లకు అప్పగించేవాడు.. ఇలా 2018 ,2023 సాధారణ ఎన్నికల్లో కూడా డబ్బు ప్రవాహానికి సంబంధించిన సమాచారాన్ని రాధాకృష్ణ పట్టుకోవడం జరిగింది.. సాధారణ ఎన్నికల్లో చాలామంది పార్టీలకు సంబంధించిన పై స్థాయి నుంచి కిందిస్థాయి నాయకుల ఫోన్లను ట్యాప్ చేశారు.. వాళ్లందర్నీ ఇప్పుడు సిట్ పిలిచి విచారణ చేపడుతోంది.

## పంచాయతీ ఎన్నికలకు నెల రోజుల టైం ఇవ్వండి : హైకోర్టులో ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

తాజాగా ఇవాళ మరోసారి విచారణకు రాగా పిటిషనర్లు, రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం వాదనలు పూర్తి కావడంతో స్థానిక సంస్థలపై హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

30 రోజుల గడువివ్వండి:

విచారణ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 30 రోజులు, ఎన్నికల సంఘం 60 రోజుల పాటు గడువు కావాలని హైకోర్టును కోరాయి. రిజర్వేషన్లు, వార్డు డివిజన్ ప్రక్రియ పూర్తి కావడానికి ప్రభుత్వం గడువు కోరగా ప్రభుత్వం వైపు నుంచి క్లియరెన్స్ వస్తే ఎన్నికలు నిర్వహించేందుకు తమకు రెండు నెలల పాటు సమయం కావాలని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. అయితే గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎన్నికల నిర్వహణ విషయంలో గత విచారణలోనే చెప్పినట్లుగా ప్రభుత్వం ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని కోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

ఆగస్టు తర్వాతే లోకల్ బాడీ ఎన్నికలు:

అయితే స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సమయాత్తం అవుతున్నదన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే పంచాయతీరాజ్ అధికారులు, ఎన్నికల నిర్వహణకు సంబంధించి కసరత్తు పూర్తి చేస్తున్నాయి. ఎన్నికల విషయంలో మంత్రులు సైతం వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ఇంట్రెస్ట్ ను పెంచుతోంది. అయితే కులగణన, బీసీల రిజర్వేషన్ అంశం సైతం కోర్టు పరిధిలో ఉంది. ఈ నేపథ్యంలో రిజర్వ్ చేసిన తీర్పులో ఏముంది? ప్రభుత్వానికి ఎలాంటి ఆదేశాలు జారీ కానున్నాయనేది సస్పెన్స్ గా మారింది. ప్రభుత్వం, ఈసీ వాదనలను కోర్టు పరిగణలోకి తీసుకుంటే స్థానిక సంస్థల ఎన్నికలు ఆగస్టు తర్వాతే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## నేడు రైతు భరోసా పండుగ.. సంబరాలు చేసుకుందాం.. డిప్యూటీ సీఎం భట్టి..



రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు.

## ఏసీబీకి చిక్కిన జీహెచ్ఎంసీ ఏఈ మనీషా.. రూ.15 వేలు లంచం తీసుకుంటూ..



తెలంగాణ వ్యాప్తంగా వరుసగా ఏసీబీ అధికారులు రైడ్స్ చేస్తూ లంచగొండి అధికారులను అరెస్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఎంత మందిని అరెస్ట్ చేసిన కొంత మంది అధికారుల తీరు మాత్రం మారట్లేదు. ఇంకా టేబుల్ కింద చేయి చాపుతూనే ఉన్నారు. తాజాగా మరో అధికారిని లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కింది. రూ.15 వేలు లంచం తీసుకుంటూ జీహెచ్ఎంసీ ఏఈ మనీషా ఏసీబీకి చిక్కింది.

అంబర్‌పేట జీహెచ్ఎంసీ కార్యాలయంలో బిల్లులు ఆమోదం చేసేందుకు ఇంజనీర్ ఏఈ మనీషా రూ.20,000 లంచం డిమాండ్ చేసింది. బాధితుడి ఫిర్యాదుతో జీహెచ్ఎంసీ కార్యాలయం పై ఏసీబీ రైడ్ చేసింది. ఇది వరకే రూ. 5 వేలు లంచం ఇచ్చాడు బాధిత కాంట్రాక్టర్. ఈ క్రమంలోనే ఏఈ మనీషా రూ.15,000 లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడింది.

## రైతు భరోసా రెండు సార్లు ఎగ్గొట్టినందుకు కాంగ్రెస్ సంబరాలా ..?

మొదటి పేజీ తరువాయి

లగచర్ల, ధన్వాడ రైతులకు బేడీలు వేసి జైలుకు పంపినందుకు సంబరాలు చేయాలా.. రైతులకు ఎరువులు దొరక్క ఇబ్బందులు పడుతున్నందుకు సంబరాలు చేయాలా.. ఇదేనా రైతులపై సీఎం రేవంత్ కి ఉన్న ప్రేమ..?.. మీకు నిజాయితీ ఉంటే ఎగ్గొట్టిన రైతు భరోసా ఇచ్చి సంబరాలు చేయండి.. కేసీఆర్ 11 సార్లు రైతు బంధు ఇస్తే ఎలాంటి ఉత్సవాలు చేయలేదు.. కేసీఆర్ నాట్లకు నాట్లకు రైతు బంధు వేస్తే ఓట్లకు ఓట్లకు రేవంత్ రైతు భరోసా ఇస్తున్నాడు.. ఈ రోజు గాంధీ భవన్ లో గొర్రెలు తీసుకుపోయి యాదవులు తమ నిరసన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు అంతా సగం సగం ఆగమాగం.. ఇచ్చిన ట్రాక్టర్ లో డీజిల్ లేకుండా చేయడమే కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడమా..? సీఎం రేవంత్ పాలనని గాలికి వదిలేశాడు.. కేసీఆర్ ఉన్నప్పుడు ఢిల్లీ నుంచి తెలంగాణ పల్లెలకు అనేక అవార్డులు వస్తే సీఎం రేవంత్ వచ్చాక గుండు సున్నా వచ్చాయి.. పరిపాలన అంటే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టడం కాదు ప్రజలకు సేవ చేయాలని హరీష్ రావు మండిపడ్డారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు ముమ్మాటికి అవినీతి ప్రాజెక్టే : ఎమ్మెల్యే రాజాసింగ్

కాళేశ్వరం ప్రాజెక్టు ముమ్మాటికి అవినీతి ప్రాజెక్టే అని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలని లేఖ రాయాలన్నారు. కాళేశ్వరం అవినీతిపై బండి సంజయ్ ఆధారాలతో సహా బయటపెట్టగానే బీఆర్ఎస్ నాయకుల అవాకులు చవాకులు పేలుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఒక ఏటీఎంగా బీఆర్ఎస్ నాయకులు వాడుకున్నారని అన్నారు. దాని గురించి బండి సంజయ్ మాట్లాడారని చెప్పారు. అది వాస్తవమో కాదో బీఆర్ఎస్ నాయకులు బయటపెట్టాలని అన్నారు. బండి సంజయ్ తప్పుగా మాట్లాడి ఉంటే బీఆర్ఎస్ నాయకులు సీబీఐ దర్యాప్తుకు లేఖ రాయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే కాకుండా తెలంగాణలోని ఇతర ప్రాజెక్టుల్లోనూ మీరు ఎంత అవినీతి చేశారో బండి సంజయ్ చెబుతారని అన్నారు. బండి సంజయ్ మాట్లాడింది వందశాతం నిజం అని, తప్పుగా మాట్లాడి ఉంటే బీఆర్ఎస్ నిరూపించుకోవాలని అన్నారు.

## వారితో కూర్చుని మీ విలువ తగ్గించుకోవద్దు.. - మంత్రి పొన్నం ప్రభాకర్



బీసీ బిల్లుకు రాజకీయ రంగు పులమడం సరికాదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉండి బీసీల గురించి మాట్లాడని ఎమ్మెల్సీ కవితకు ఇప్పుడు బీసీలు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇవాళ గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆయన బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, మా ప్రభుత్వం బీసీ బిల్లును అసెంబ్లీలో అమోదింపచేసుకుని గవర్నర్ కు పంపినట్లు ఆయన గుర్తు చేశారు. బడుగుల పట్ల రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని పిలుపునిచ్చారు.


బలహీన వర్గాల కోసం విద్యార్థి ఉద్యమాలు చేపట్టిన పెద్దన్న, ఎంపీ ఆర్.కృష్ణయ్య అంటే మాకంతా గౌరవం ఉందని, పదేళ్లు అధికారంలో ఉండి బీసీలకు న్యాయం చేయని కవిత వంటి వారితో కూర్చుని మీ గౌరవాన్ని తక్కువ చేసుకోవద్దని అన్నారు. కేంద్రానికి బీసీ బిల్లును పంపించామని దాన్ని ఆమోదింపజేసుకునేందుకు ఆర్. కృష్ణయ్య ప్రధాని నరేంద్ర మోడీ అపాయింట్ మెంట్ తీసుకోవాలని మోడీని అందరం కలుద్దామన్నారు. కవిత చేపట్టిన బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి మద్దతు ఇవ్వాలన్న ఆర్.కృష్ణయ్య పిలుపుకు మంత్రి పొన్నం ఈ సందర్భంగా కౌంటర్ ఇచ్చారు.

## మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్.. భయపడేది లేదు: ఎంపీ రఘునందన్‌రావు

చంపేస్తామంటూ మావోయిస్టు పేరుతో వచ్చిన బెదరింపు కాల్ కు భయపడేది లేదని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ కూడా ఇలాంటి బెదిరింపు కాల్స్ కు ఆందోళనకు గురికాబోమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. తనను చంపేస్తామంటూ మధ్యప్రదేశ్ మావోయిస్టుల పేరుతో వచ్చిన ఫోన్ కాల్ నేపథ్యంలో ఆయన తాజాగా ఓ వీడియోను రిలీజ్ చేశారు. మధ్యప్రదేశ్ పీపుల్స్ వార్ మావోయిస్టు పేరుతో ఇవాళ బెదిరింపు కాల్ వచ్చిందని రఘునందన్ రావు అన్నారు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడెంలోని ఓ పాఠశాల కార్యక్రమంలో ఉండగా o912143352974 నంబర్ నుంచి తనకు ఫోన్ చేసి ఇప్పుడే మధ్యప్రదేశ్ నుంచి మావోయిస్టు పార్టీ దళం బయలుదేరింది. ఇవాళ అర్ధరాత్రి లోపు మెదక్ ఎంపీ రఘునందన్ రావును చంపేస్తామని హెచ్చరించారని చెప్పారు. ఈరోజు అర్ధరాత్రి వరకే డెడ్ లైన్ అని జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తూ రెండోసారి కూడా ఫోన్ చేశారన్నారు. ఆపరేషన్ కగార్ ను ఆపేందుకు మావోయిస్టు పార్టీ ఏదైనా సెన్సేషన్ కోసం ప్రయత్నిస్తోందా? తెలియడం లేదన్నారు. ఈ క్రమంలో ఎవరిని బలితీసుకోబోతున్నారో అనేది తాము ఆందోళన చెందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

## డ్రగ్స్ కేసులో నటుడు శ్రీరామ్ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి



వివరాల్లోకి వెళితే, చెన్నై నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ పోలీసులు డ్రగ్స్ కేసు విచారణలో భాగంగా నటుడు శ్రీరామ్‌ను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం ఆయనను రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అక్కడ శ్రీరామ్ రక్త నమూనాలను సేకరించినట్లు సమాచారం. ఆ తర్వాత నుంగంబాక్కం పోలీస్ స్టేషన్‌కు తరలించి సుమారు రెండు గంటల పాటు అధికారులు ఆయన్ను విచారించారు.

ఈ డ్రగ్స్ కేసులో ఇప్పటికే అన్నాడీఎంకే మాజీ నేత ప్రసాద్ తో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని విచారించినప్పుడు లభించిన సమాచారం ఆధారంగా నటుడు శ్రీరామ్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది.

తిరుపతికి చెందిన శ్రీకాంత్, సినిమాల్లో అవకాశాల కోసం చిన్న వయసులోనే చెన్నైకి వెళ్లారు. అక్కడ తన పేరును శ్రీరామ్‌గా మార్చుకుని, తొలుత చిన్న పాత్రలు పోషించారు. రోజా పూలు సినిమాతో తెలుగు, తమిళ భాషల్లో హీరోగా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'ఒకరికి ఒకరు' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుని, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో పలు చిత్రాల్లో నటించారు. ఇటీవలే హరికథ అనే వెబ్ సిరీస్‌లో కూడా శ్రీరామ్ కనిపించారు. ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో, విజయ్ హీరోగా వచ్చిన 'స్నేహితులు' చిత్రంలో జీవాతో కలిసి శ్రీరామ్ కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం శ్రీరామ్ అరెస్ట్ వార్త చెన్నై సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## అంతరిక్షంలోకి తెలుగమ్మాయి..

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జాహ్నవి మాట్లాడుతూ.. 2026 నుంచి రాబోయే మూడేళ్లపాటు టైటాన్ స్పేస్ ASCAN ప్రోగ్రామ్‌లో కఠినమైన వ్యోమగామి శిక్షణ పొందనున్నాను. ఈ శిక్షణలో తాను ఫ్లైట్ సిమ్యులేషన్, స్పేస్ క్రాఫ్ట్ ప్రొసీజర్లు, సర్వైవల్ ట్రైనింగ్, మెడికల్, సైకాలజికల్ అసెస్‌మెంట్లు ఉండనున్నాయి. 2029లో ఐదు గంటలపాటు సాగనున్న ఈ ఆర్బిటల్ స్పేస్ ఫ్లైట్ ద్వారా శాస్త్రీయ పరిశోధన, మానవ అంతరిక్ష పరిశోధనకు ఓ కొత్త దిక్సూచి ఏర్పడనుందని ఆమె సోషల్ మీడియా వేదికగా తెలిపారు.

జాహ్నవి పాలకొల్లులో జన్మించి అక్కడే పెరిగింది. బీటెక్ పూర్తిచేసిన ఆమెకు చిన్నపాటి నుండే ఆమెకు అంతరిక్షం పట్ల చాలా ఆసక్తి. ఇందులో భాగంగానే 2022లో పోలాండ్ లోని అనలాగ్ వ్యోమగాముల శిక్షణ కేంద్రం (AATC)లో శిక్షణ పొందిన జాహ్నవి, అతి చిన్న వయస్సులోనే అనలాగ్ వ్యోమగామిగా గుర్తింపు తెచ్చుకుంది. అంతేకాదు, NASA నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్‌లో పాల్గొని చరిత్ర సృష్టించింది జాహ్నవి. అవును అది ఎలా అంటే.. అప్పటి వరకు భారతదేశం నుంచే కాదు, ఆసియా ఖండం నుంచి పాల్గొన్న ప్రోగ్రామ్ లో తొలి సందర్భం అది.

ఇకపోతే జాహ్నవి ఇప్పటికే చిన్న రాకెట్ అయిన 'సెస్నా 171 స్కైహాక్' ను విజయవంతంగా నడిపి రికార్డ్ సృష్టించింది. జీరో గ్రావిటీ, మల్టీ యాక్సిస్ ట్రైనింగ్, అండర్ వాటర్ రాకెట్ లాంచ్, ఎయిర్ క్రాఫ్ట్ డ్రైవింగ్ వంటి అంశాల్లో శిక్షణ పొందింది కూడా. ఆమె 16 దేశాల యువతతో కూడిన బృందానికి ఫ్లైట్ డైరెక్టర్‌గా కూడా వ్యవహరించిందంటే నమ్మండి. అంతరిక్ష ప్రయాణానికి అవసరమైన దాదాపు అన్ని నైపుణ్యాలను ఆమె నేర్చేసుకుంది. స్కూబా డైవింగ్‌లో అడ్వాన్స్‌డ్ లెవెల్ ట్రైనింగ్ పూర్తి చేయడం ద్వారా కూడా నీటి లోతుల్లో గ్రావిటీయేని పరిసరాల్లో పనిచేయగల సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకుంది.

తల్లిదండ్రులు కువైట్‌లో ఉద్యోగాల్లో ఉండడంతో జాహ్నవి విజయాల వెనుక ఉన్న అసలైన శక్తి ఆమె అమ్మమ్మ లీలావతి. అమ్మమ్మ దగ్గర పెరిగిన జాహ్నవి చందమామ కథలు వింటూ పెరిగింది. ఆ కథలే ఆమె మనసులో అంతరిక్షం పట్ల ఆసక్తిని రేపాయి. ఐదవ తరగతిలోనే కరాటే నేర్చుకున్న జాహ్నవి నేషనల్, ఇంటర్నేషనల్ మెడల్స్ ను కూడా సాధించింది. అంతేకాదండోయ్.. స్విమ్మింగ్, స్కూబా డైవింగ్ వంటి రంగాల్లో కూడా శిక్షణ పొందింది.

## రప్పా రప్పా జైలులో వేయాలి: ధర్మపురి అరవింద్

బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ నేతలను రప్పా రప్పా జైలులో వేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఓటమి తప్పదన్నారు. ఆ ఎన్నికల్లో హరీష్ రావు తప్ప ఎవరూ విజయం సాధించరని ఎంపీ ధర్మపురి అరవింద్ జోస్యం చెప్పారు.

ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం బెదిరించి.. సాయంత్రం మిలాఖత్ అయితే.. కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులుండవంటూ మండిపడ్డారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పని దినాలు పెంచాలి: మంత్రి సీతక్క



తెలంగాణలో ఉపాధి హామీ పనులు జోరుగా కోనసాగుతున్నాయి. కేంద్రం కేటాయించిన ఆరున్నర కోట్ల పనిదినాల్లో ఇప్పటికే 4.53 కోట్ల పని దినాలను తెలంగాణ పూర్తి చేసింది. అంటే మొత్తం కేటాయించిన పనిదినాల్లో 70 శాతం టార్గెట్ ను తెలంగాణ రీచ్ అయ్యింది. అయితే గతంలో మాదిరిగా 12 కోట్ల పని దినాలు తెలంగాణకు కేటాయించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాశారు. పని దినాలు రెట్టింపు చేయాలని కేంద్రాన్ని కోరనున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి అనుమతులు వస్తాయన్న నమ్మకంతో ఉపాధి హామీ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసింది.

28.48 లక్షల మంది ఉపాధి...

ఈ ఏడాది ఇప్పటి వరకు 18.9 లక్షల కుటుంబాల్లోని 28.48 లక్షల మంది ఉపాధి కూలీలకు పని కల్పించారు. ఒక్కో కుటుంబం సగటున 24 రోజుల పని దినాలను పూర్తి చేసుకుంది. 1127 కుటుంబాలు వంద రోజుల పనిదినాలను పూర్తి చేసుకున్నాయి. అయితే సగటున ఒక్కో కూలీకి రూ. 250.75 రోజువారి వేతనం లభిస్తుంది. అయితే రోజు వారి వేతనం రూ.307 దక్కేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేస్తూ కూలీ గిట్టుబాటు అయ్యేలా చర్యలు చేపడుతున్నారు.

వ్యవసాయ అనుబంధ పనులకు ప్రాధాన్యం

ఉపాధి హామీ పనుల్లో భాగంగా వ్యవసాయ అనుబంధ పనులకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఉపాధి హామీ పనుల్లో 60 శాతం పనులు వ్యవసాయ అనుబంధ పనులు చేయించాలని లక్ష్యం పెట్టుకోగా.. వ్యవసాయ అనుబంధ పనులు 50 శాతంగా నమోదయ్యాయి. ఇందులో ప్రధానంగా ఫాం పాండ్స్, పశువుల కొట్టాలు, మొక్కల నాటింపు వంటి పనులు లక్షకు పైగా కొనసాగుతున్నాయి. జీపీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, సీసీ రోడ్ల వంటి మళిక వసతుల కల్పన పనులు లక్షా 31 వేలకు పైగా కొనసాగుతున్నాయి. అయితే ఉపాధీ హామీ పనుల్లో ఉపాధి కల్పన తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సదుపాయాల కల్పన, ఆస్థుల సృష్టి కి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది.

కేంద్ర ప్రభుత్వ తీరుతో అసంతృప్తి.. మంత్రి సీతక్క లేఖ..

మే నెల ముగిసే నాటికి ఉపాధి హామీలో భాగంగా రూ. 1416 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. అందులో రూ.1151.67 కోట్లు వేతనాలు కాగా, రూ.191.03 కోట్లు మేటిరియల్ కాంపోనెంట్ గా నమోదు అయ్యింది. అయితే కేంద్రం నుంచి నిధుల విడుదలతో జాప్యం అయినా కూలీలకు ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు వేతనాలను ఉపాధి కూలీల ఖాతాల్లో జమచేస్తోంది. ఇప్పటి వరకు కూలీల ఖాతాల్లో 733.52 కోట్లు జమ అయ్యాయి. అయితే ఉపాధి హామీ పనులకు తెలంగాణలో భారీ డిమాండ్ ఉంది. మరీ ముఖ్యంగా వ్యవసాయ అనుబంధ పనులకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుండటంతో, ఉపాధి పనులకు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. అయితే గత ఏడాదిత పోలిస్తే ఉపాధి పనిదినాలను సగానికి కేంద్ర ప్రభుత్వం కుదించింది. దీనిపై తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి మంత్రి సీతక్క ఇప్పటికే లేఖ రాశారు. అపాయింట్ మెంట్ రాగానే కేంద్ర పెద్దలను కలసి ఉపాధి పని దినాలను కనీసం 12 కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేయనున్నారు.

## మోత్కూర్ SHOగా సీఐ వెంకటేశ్వర్లు బాధ్యతలు



మోత్కూర్ ,23 జూన్ (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పోలీస్ స్టేషన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (SHO)గా సీఐ సి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఎస్‌బీలో విధులు నిర్వహించిన ఆయన తాజాగా బదిలీపై మోత్కూర్‌కి వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన చిన్న కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడుతూ.మోత్కూర్ మండల పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలను పరిరక్షిస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా చట్టా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహ ధ్వంసం పై నిరసనలు



పరిగి,23 జూన్ (క్రాంతి న్యూస్ ): వికారాబాద్ జిల్లాలో కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన వారిని వెంటనే చట్టం ప్రకారం నిందితులను శిక్షించాలని వివిధ పార్టీల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జతీయ నాయకుల విగ్రహాలపై దాడి చేస్తే పొక్సో, చట్టం లాగా ఒక్క బలమైన చట్టం రావాలని,ఇందుకోసం ప్రజా సంఘాలు,వివిధ పార్టీల నాయకులు ఎస్సీ , ఎస్టీ ,బీసీ,మైనార్టీ ,నాయకులు పోరాటం చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది

## త్వరలో తెలంగాణలో కొత్త క్రీడా పాలసీ: జయేశ్ రంజన్



హైదరాబాద్,23 జూన్ (క్రాంతి న్యూస్ ): ఒలింపిక్స్‌లో మన ప్రతిభను కనబరచడానికి కృషి చేయాలని తెలంగాణ ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఒలింపిక్ డే వేడుకలు నిర్వహించారు. 14 ప్రాంతాల నుంచి ఒలింపిక్ రన్ ద్వారా విద్యార్థులు ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు ఒలింపిక్స్‌లో తమ సత్తా చాటుతున్నాయన్నారు. ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం శుభవార్త చెబుతుందని చెప్పారు. ఈరోజు జరిగే తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం త్వరలో ప్రతిష్మాత్మకంగా తీసుకువస్తున్న కొత్త క్రీడా పాలసీకి ఆమోదం తెలపనుందని పేర్కొన్నారు.

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా క్రీడా పాలసీని తీసుకు వస్తోందన్నారు. దీని తర్వాత క్రీడాకారులకు మంచి ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. గత ప్రభుత్వంలో చాలామందికి న్యాయం జరగలేదన్నారు. వారికి త్వరలో మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, పారా ఒలింపిక్ పతక విజేత దీప్తి జివాంజీ పాల్గొన్నారు

## రైతు భరోసాకు మరో రూ. 513 కోట్లు విడుదల



హైదరాబాద్ ,23 జూన్ (క్రాంతి న్యూస్ ): తెలంగాణలో రైతు భరోసా నిధుల జమ కొనసాగుతోంది. దీనికోసం ఈ రోజు మరో 513.83 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం వరకు 9 ఎకరాల లోపు భూమి ఉన్న రైతుల బ్యాంక్ అకౌంట్లలో రైతు భరోసా నిధులను జమ చేసింది. తాజాగా 15 ఎకరాల లోపు ఉన్న రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేస్తోంది .

కాగా, ఇప్పటి వరకు మొత్తం 67.01 లక్షల మంది రైతుల ఖాతాలలోకి రూ.8284.66 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసినట్లు మంత్రి తుమ్మల ప్రకటించారు. కాగా, తొలి రోజు రెండు ఎకరాలు, తర్వాత 3 ఎకరాలు, అనంతరం 4 ఎకరాలు, ఐదో రోజు 7 ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులను జమ చేస్తూ వచ్చింది. ఇక మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా ఎకరాల పరిమితితో సంబంధం లేకుండా.. సాగు భూమికి రైతు భరోసా సాయం అందజేస్తామని మంత్రి తుమ్మల ఇటీవల ఓ ప్రకటనలో తెలిపారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం నిధులను గత ఆరు రోజులుగా రైతుల ఖాతాలలో జమ చేస్తున్న విషయం విధితమే..

## గాంధీభవన్ ముందు గొర్రెలతో గొల్ల, కురుమ వర్గాల నిరసన



హైదరాబాద్,23 జూన్ (క్రాంతి న్యూస్ ): కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు గొల్ల, కురుమ సామాజిక వర్గానికి చెందిన పలువురు నిరసనకు దిగారు. తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా తమ గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు. మొత్తం 30 గొర్రెలు, ఐదు మేకలతో యాదవ సామాజిక వర్గానికి చెందిన కొందరు గాంధీభవన్‌కు చేరుకుని ధర్నా చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొదటి సారి కేబినెట్‌లో గొల్ల, కురుమలకు అవకాశం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లోనూ అవకాశం దక్కలేదన్నారు. గాంధీభవన్‌లో నిరసన నేపథ్యంలో గొల్ల, కురుమల సామాజికవర్గ నేతలతో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చర్చలు జరిపారు. వారి వినతి పత్రం స్వీకరించి వారి గోడును విన్నారు. అలాగే పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరితో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని పీసీసీ చీఫ్ హామీ ఇచ్చారు.

## కన్నతల్లిని గొడ్డలితో నరికి నగలు ఎత్తుకెళ్లిన కొడుకు



నిజమాబాద్ ,23 జూన్ (క్రాంతి న్యూస్ ):నిజమాబాద్ జిల్లా బోధన్ మండలంలో విషాదం చోటుచేసుకుంది. పెంటఖుర్దు గ్రామంలో దారుణం వెలుగుచూసింది. కన్న తల్లిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కొడుకు కసాయిలా మారాడు. కన్నతల్లి పట్ల కాలయముడయ్యాడు. తాగిన మత్తులో తల్లిని గొడ్డలితో నరికాడు చిన్న కొడుకు సురేశ్. తల్లిని హతమార్చిన అనంతరం నగలు ఎత్తుకెళ్లాడు. సుమారు 50 తులాల వెండి ఆభరణాలు అపహరించాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే అక్కడికి చేరుకుని ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు బోధన్ రూరల్ పోలీసులు వెల్లడించారు.

## దేశం కోసం శ్యామప్రసాద్ ముఖర్జీ త్యాగం ఎంతో గొప్పది : ఎంపీ నగేష్



ఉట్నూర్,23 జూన్ (క్రాంతి న్యూస్ ):దేశం కోసం శ్యామప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని భారతీయ జనతా పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్ , బీజేపీ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రితేష్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో శ్రీ పులాజి బాబా కళాశాలలో జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈసందర్భంగా పార్లమెంటు సభ్యులు గొడం నగేష్, రితేష్ రాథోడ్ మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛాలెంగే అనే నినాదంతో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామప్రసాద్ దేశం కోసం ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు శ్రీరామ్ నాయక్, జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, మండల అధ్యక్షులు బింగి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి కాల్వ రవి, సల్గర్ రవీందర్, మాజీ ఎంపీపీ ఆడే ధన్ లాల్, మాజీ జెడ్పిటిసి సాడిగా గంగన్న, బీజేపీ రాష్ట్ర నాయకులు బానోత్ జగన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ దావుల బాలాజీ, జిల్లా నాయకులు లింగ గౌడ్, సడిగె రాజేశ్వర్ రాథోడ్, శేషారావు, కొమ్ము రామచందర్, నాగభూషణ్, పొన్నం జగన్, తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ మండలంలో తిరుగుతున్న పెద్దపులి..



ఆదిలాబాద్,23 జూన్ (క్రాంతి న్యూస్ ): ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో పెద్దపులి సంచారం కలకలం సృష్టించింది. బోథ్ మండల సరిహద్దు ప్రాంతంలో పెద్దపులి తిరుగుతున్నట్లు నిర్ధారణ అయింది. ఈ ఏమరకు అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో పెద్దపులి కనిపించింది. దానికి రెండేండ్ల వయసు ఉంటుందని గుర్తించారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. త్వరలో దానిని పట్టుకుంటామని వెల్లడించారు. కాగా, గత గురువారం బోథ్ అతవీ ప్రాంతంలో ఓ దూడపై పెద్దపులి దాడి చేసింది.

## పెళ్లైన తరువాత ప్రియుడితో 2000 ఫోన్ కాల్స్.. వెలుగులోకి కీలక విషయాలు



క్రాంతి న్యూస్ :జోగులాంబ గద్వాల జిల్లాలో ఓ ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసు మలుపు తిరిగింది. ఈ కేసు మొదట కనిపించినంత సాధారణం కాకుండా, దాని వెనుక ఉన్న కథనం ఆవిష్కరించబడుతున్న కొద్దీ నోరెళ్లబెట్టే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. 32 ఏళ్ల తేజేశ్వర్‌కు కర్నూలుకు చెందిన ఐశ్వర్యతో ఫిబ్రవరి 13న వివాహం నిశ్చయమైంది. కానీ పెళ్లికి కేవలం ఐదు రోజులు ముందు ఐశ్వర్య అనూహ్యంగా అదృశ్యమైంది. ఆమె కర్నూలులోని ఓ ప్రముఖ బ్యాంకు ఉద్యోగితో సంబంధం ఉందని అనుమానాలు తలెత్తాయి.

అయితే ఫిబ్రవరి 16న తిరిగి ఇంటికి వచ్చిన ఐశ్వర్య, తేజేశ్వర్‌ను ఫోన్‌లో నమ్మించి, ప్రేమగా ప్రవర్తిస్తూ, కుటుంబ సమస్యల వల్లే వెళ్లానని పేర్కొంది. తేజేశ్వర్ మళ్లీ నమ్మి, మే 18న ఆమెను పెళ్లి చేసుకున్నాడు. పెళ్లైన వెంటనే, ఐశ్వర్య భర్తను పట్టించుకోకుండా తన ఫోన్‌లో గంటల తరబడి మాట్లాడుతుండడంతో మనస్పర్థలు మొదలయ్యాయి. అదే సమయంలో తేజేశ్వర్ ఆకస్మికంగా జూన్ 17న కనిపించకుండా పోయాడు. పోలీసులకు ఫిర్యాదు చేసిన అతడి కుటుంబ సభ్యులు అనంతరం గద్వాలలో మృతదేహంగా గుర్తించారు.

# ఏరో స్పేస్, డిఫెన్స్ రంగంలో రూ 22 వేల కోట్ల పెట్టుబడి -చంద్రబాబు



అమరావతి ,23 జూన్ (క్రాంతి న్యూస్ ):రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం ఎంతో కీలకమని, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా మరిన్ని సంస్థలను ఆకర్షించవచ్చని అభిప్రాయపడ్డారు ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు. నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేలా స్పష్టమైన కార్యాచరణతో, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకరంగా నూతన పాలసీ ఉండాలని ఆయన సూచించారు.

ఏరోస్పేస్, డిఫెన్స్ రంగానికి సంబంధించిన విధానంపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే ఐదేళ్లలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఒక సమగ్రమైన నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సంస్థలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగంలో 23 సంస్థలు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని, వీటి ద్వారా ఇప్పటికే సుమారు 22 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సమకూరాయని సమావేశంలో అధికారులు వెల్లడించారు. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు అనువైన వ్యూహాలను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్‌లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నూతన పాలసీ ముసాయిదాను త్వరితగతిన పూర్తిచేసి, ఆమోదం కోసం కేబినెట్ ముందు ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.


# భూ కేటాయింపులపై కీలక నిర్ణయాలు.. 12 అంశాలకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం..!




అమరావతి,23 జూన్ (క్రాంతి న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో భూ కేటాయింపులపై మంత్రి నారాయణ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం ముగిసింది. ఈ భేటీలో మొత్తం 16 అంశాలు చర్చకు వచ్చాయి. వీటిలో 12 అంశాలకు ఉపసంఘం ఆమోదం తెలిపింది. భూములు కేటాయించిన సంస్థల పనితీరు, నిర్మాణాల పురోగతిపై సమీక్ష జరిపారు. గ్రైయిల్ ఇండియా లిమిటెడ్ , అంబికా దర్బార్ బత్తి సంస్థలకు అప్పట్లో కేటాయించిన భూములు సరైన స్పందన లేకపోవడంతో వాటిని రద్దు చేసినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. ఇకపై భూములు ఇచ్చిన సంస్థలకు ఖచ్చితమైన టైమ్‌లైన్స్ ఇవ్వబోతున్నామని, సూచించిన గడువులో పనులు ప్రారంభించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

2019 ముందు భూములు కేటాయించబడిన 130 మంది నుంచి మిగిలిన కొందరే నిర్మాణాలు ప్రారంభించారని చెప్పారు. ఇప్పటివరకు భూములు కేటాయించుకున్న వారి నిర్మాణాల పురోగతిని సమీక్షించినట్లు తెలిపారు. రానున్న ఆరు నెలల్లో వీరి పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఇప్పటివరకు అందించిన పనులన్నీ టేక్ ఆఫ్ అయ్యాయని, ప్రస్తుతం దాదాపు పదివేల మంది కార్మికులు అమరావతిలో పనుల్లో నిమగ్నమై ఉన్నారని మంత్రి నారాయణ వెల్లడించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు.

# పోయిన ఫోన్ దొరకాలంటే.. జ్యోతిష్యుడి మాటలు నమ్మి.. చిన్నారి ముఖంపై వాతలు..



శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు ,23 జూన్ (క్రాంతి న్యూస్ ): జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. పదేళ్ల చిన్నారిపై కొంతమంది అమానుషంగా ప్రవర్తించారు. సెల్‌ఫోన్ చోరీ చేసిందనే అనుమానంతో చిన్నారి పట్ల అమానుషంగా, కర్కశంగా వ్యవహరించారు. చిన్నారి ముఖాన్ని అట్లకాడతో కాల్చారు. దీంతో ఆ పాపం ఆ చిన్నారి విలవిల్లాడిపోయింది. తాను సెల్ ఫోన్ దొంగతనం చేయలేదంటూ పదే పదే వేడుకున్నా.. ఆ కఠిన మనసులు కరగలేదు. పసిపాప ముఖం మీద గరిటతో వాతలు పెట్టారు. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం కుడితిపాళెం గ్రామంలోని కాకర్లదిబ్బలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.

జ్యోతిష్యుడు చెప్పాడనే ఇలా..

పదేళ్ల చిన్నారికి తల్లిదండ్రులు లేరు. కుడితిపాళెంలోని గ్రామంలోని మేనత్త మన్నారి వద్ద ఉంటోంది. అయితే బాలిక పక్కింట్లో ఉండే నాగరాజు అనే వ్యక్తి మొబైల్ ఫోన్ శనివారం పోయింది. దీంతో నాగరాజు జ్యోతిష్యుడు వద్దకు వెళ్లారు. ఆ జ్యోతిష్కుడు పక్కింట్లో ఉండే చిన్నారి తీసిందని చెప్పారు. దీంతో నాగరాజు, అతని భార్య సుబ్బమ్మ, పక్కింట్లో ఉండే శ్రీనివాసులు, సార్ముడమ్మ, మన్నారి బాలిక మీద అనుమానంతో పొయ్యి వద్దకు లాక్కెళ్లారు. అట్లకాడ కాల్చి చిన్నారి మూతి మీద, నాలుక, చేతులపై వాతలు పెట్టారు. బాధతో ఆ చిన్నారి విలవిల్లాడిపోయింది. ఈ విషయాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని చిన్నారిని ఆస్పత్రికి తరలించారు. ఐదుగురి మీద హత్యాయత్నం కేసు నమోదు చేసి.. వారిని అదుపులోకి తీసుకున్నారు.

మరోవైపు ఈ ఘటనపై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని.. మెరుగైన వైద్యం కోసం అపోలో ఆసుపత్రికి తరలించాలని స్థానిక నేతలకు సూచించారు. దీంతో స్థానిక నేతలు.. బాలికను నెల్లూరు అపోలోలో చేర్పించారు. మరోవైపు వేమిరెడ్డి ట్రస్ట్ ద్వారా బాలిక బాధ్యతలు తీసుకుంటామని.. చదువు, ఇతర బాధ్యతలు తీసుకుంటామని వేమిరెడ్డి ప్రశాంతి తెలిపారు. బాలికపై అమానుషంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశించారు.

# 27న అఖండ గోదావరి ప్రాజెక్ట్ కు శంకుస్థాపన



రాజమహేంద్రవరం,23 జూన్ (క్రాంతి న్యూస్ ):టూరిజం కేంద్రాల అభివృద్ధిలో భాగంగా ఏపీ ప్రభుత్వం గోదావరి తీర ప్రాంతంలో అఖండ గోదావరి ప్రాజెక్ట్ కు శ్రీకారం చుట్టనుంది. రూ.97.44 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్ట్ కు ఈనెల 27వ తేదిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ , డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ లు రాజమహేంద్రవరంలో శంకుస్థాపన చేయనున్నారు. చిరకాల వాంఛగా ఉన్న అఖండ గోదావరి ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను తాజాగా ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేష్ సోమవారం రాజమండ్రిలో వెల్లడించారు. 127 సంవత్సరాల రాజమండ్రి హ్యావ్ లాక్ వంతెన పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు.

రూ.97 కోట్ల 44 లక్షల అంచనాలతో అఖండ గోదావరి ప్రాజెక్టుకు సిద్ధం కానున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ ఏడాది ఏపీలో టూరిజం అభివృద్ధి 375 కోట్ల రూపాయల పనులు మంజూరు చేయించుకున్నామన్నారు. ఇకపోతే అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు ద్వారా రాజమహేంద్రవరం నగరం, గోదావరి పర్యాటక ప్రాంతాలకు కొత్త రానున్నాయి. రాష్ట్రాన్ని మరింత పర్యాటక ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే లక్ష్యంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.

ఈ నిధులు స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ పథకం ద్వారా మంజూరయ్యాయి. ఈ రూ.97 కోట్లతో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కడియం, కొవ్వూరు, నిడదవోలు వంటి ఇతర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు శరవేంగంగా జరగనున్నాయి. రాబోయే పుష్కరాల లోపే ఈ ప్రాజెక్టును పూర్తి చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగనుంది.

# అన్ని వర్గాలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం : దేవినేని అవినాష్



ఎన్టీఆర్ జిల్లా,23 జూన్ (క్రాంతి న్యూస్ ):కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడంతో పాటు, వ్యవస్థలన్నీ సర్వనాశనమయ్యాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చిన చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లు ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ప్రశ్నించిన వారిపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రయోగిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులు, నిరుద్యోగులు పక్షాన నిలుస్తూ ఎన్టీఆర్ జిల్లా వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో యువత పోరు కార్యక్రమం సోమవారం నిర్వహించారు.

ఈ నిరసన కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, మొండితోక జగన్ మోహన్ రావు, జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ అవుతూ శైలజ, ఎన్టీఆర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొరివి చైతన్య, విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర లు సంపూర్ణ మద్దతు తెలిపారు.

నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి దేవినేని అవినాష్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ పార్టీ వారు ప్రజలను మభ్యపెట్టారన్నారు. నిరుద్యోగ భృతి ఏ ఒక్కరికి అందటం లేదని, దీనిపై యువతకు నారా లోకేష్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్ హయంలో వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు కల్పించకుండా కూటమి ప్రభుత్వం ఓన్లీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే తప్పుడు ప్రచారం మొదలుపెట్టారని తెలిపారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు




సాలూరు,23 జూన్ (క్రాంతి న్యూస్ ):పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు మున్సిపల్ కార్యాలయం లో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్, మరో అధికారిపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టినట్లు సమాచారం. కమిషనర్ జయరామ్, మరో అధికారికి ఆదాయానికి మించి ఆస్తులున్నాయి. ఈ తనిఖీలు గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పెళ్లి కుదిరింది.. అంతలోనే ఘోరం!

ఉరవకొండ,23 జూన్ (క్రాంతి న్యూస్ ): వివాహం కుదిరింది... రానున్న శ్రావణమాసంలో పెళ్లి చేయాలని పెద్దలు నిర్ణయించారు. ఇంతలో పెను ప్రమాదం ఆమెను కబళించడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.



గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కళ్యాణదుర్గం ఎస్సీ కాలనీకి చెందిన రాజు బంధువర్గం 11 మంది శనివారం తమ ఇంటి దేవుడైన ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి ఆటోలో వెళ్లారు. వారివెంట అతడి తమ్ముడు వన్నూరుస్వామి కూతురు లావణ్య(19) కూడా వెళ్లింది. దైవ దర్శనం అనంతరం ఆదివారం మధ్యాహ్నం తిరుగు ప్రయాణమయ్యారు. ఆమిద్యాల రహదారిలో శ్రీవారి క్షేత్రానికి సమీపంలో ఆటో బోల్తాపడిన ఘటనలో లావణ్య తీవ్రంగా గాయపడింది. అదే ఆటోలో ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. 'వివాహం కావాల్సిన మా కూతురు ఎక్కడని' ఆమె తల్లిదండ్రులు అడిగితే ఏమని చెప్పేదని రాజు వాపోయారు. ఆమె మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి. ఈ ప్రమాదంలో లక్ష్మీదేవి, చైతన్యతోపాటు మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై జనార్దన్ నాయుడు పేర్కొన్నారు.

KR TV మన క్రాంతి

మంగళవారం 24 జూన్ 2025

# గుజరాత్‌లో బీజేపీ, ఆప్‌కు చెరో సీటు, కేరళలో కాంగ్రెస్ గెలుపు



నాలుగు రాష్ట్రాల్లోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈనెల 19న జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫలితాలు వెలువడుతున్నాయి. గుజరాత్, పంజాబ్, పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాల్లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. తాజా ఫలితాల ప్రకారం, గుజరాత్ లో బీజేపీ ఒక స్థానంలోనూ, ఆమ్ ఆద్మీ పార్టీ ఒక స్థానంలో గెలుపు సాధించాయి. కేరళలోని నిలాంబర్ సీటును కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పంజాబ్‌లోని లూథియానా వెస్ట్‌లోనూ ఆప్ పాగా వేసింది. ఆప్ అభ్యర్థి సంజీవ్ ఆరోరా 10,637 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు పశ్చిమబెంగాల్‌లోని కలిగంజ్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సోమవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతానికి 29,000 ఆధిక్యంలో కొనసాగుతూ గెలుపును ఖాయం చేసుకుంది.

గుజరాత్‌లో బీజేపీ-ఆప్ చెరొకటి

గుజరాత్‌లోని కడీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రాజేంద్ర చావ్డా 39,452 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఆయనకు మొత్తం 99,742 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి రమేష్‌భాయ్ చావ్డా కేవలం 60,290 ఓట్లతో ఓటమి పోలయ్యారు. ఆప్ అభ్యర్థి జగదీష్ భాయ్ గణపత్‌భాయ్ చావ్డాకు 3,090 ఓట్లు పోలయ్యాయి. కాగా, బీజేపీకి కంచుకోటలా ఉన్న విసావదర్ నియోజకవర్గాన్ని ఆప్ కైవసం చేసుకుంది. ఆప్ అభ్యర్థి గోపాల్ ఇటాలియా 17,554 ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థిపై గెలుపొందారు. గోపాల్ ఇలియాకు 75,943 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి కీరిత్ పాటిల్‌కు 58,388 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి నితిన్ రాన్‌పరయకు కేవలం 5,501 ఓట్లు పోలయ్యాయి.

నిలాంబర్‌లో కాంగ్రెస్

కేరళలోని నిలాంబర్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆర్యదన్ షౌకత్ 11,000 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) అభ్యర్థి ఎం.సర్వాజ్‌పై 11,077 ఓట్ల ఆధిక్యంతో షౌకత్ గెలిచారు. షౌకత్‌కు 77,737 ఓట్లు రాగా, స్వరాజ్ (సీపీఎం)కు 66,660 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి పీవీ అన్వర్‌కు 19,760 ఓట్లు, బీజేపీ అభ్యర్థి అడ్వకేట్ మోహన్ జార్జికి 8,648 ఓట్లు వచ్చాయి.

పంజాబ్‌లో ఆప్ గెలుపు

పంజాబ్‌లోని లూథియానా వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఆప్ అభ్యర్థి సంజీవ్ అరోరా 10,637 ఓట్ల ఆధిక్యంతో గెలుపు సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆయన విజయం సాధించారు. అటు గుజరాత్‌లోని విసావదర్‌లోనూ ఆప్ అభ్యర్థి గెలవడంతో ఆ పార్టీ సంబరాలు జరుపుకొంటోంది.

# బెస్ట్ అవలేబుల్ స్కూల్ ద్వారా ఎంపికైన దళిత విద్యార్థి విద్యార్థులకు న్యాయం చెయ్యండి

## పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష కు బెస్ట్ అవలేబుల్ స్కూల్ బాధితుల పక్షాన వినతిపత్రం సమర్పించిన భూషాక సంతోష్ మహారాజ్



రామగుండం,23 జూన్ (క్రాంతి న్యూస్ ): బెస్ట్ అవలేబుల్ స్కూల్ బాధితుల పక్షాన ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష కు బెస్ట్ అవైలబుల్ స్కూల్ ద్వారా ఎంపికైన పేద బడుగు బలహీన వర్గాల దళిత విద్యార్థి విద్యార్థులకు న్యాయం చేయాలని వినపత్రం సమర్పించారు, బాధితులు వారి పక్షాన ఎస్సీ రిజర్వేషన్ పర్యవేక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూష్పాక సంతోష్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ, విద్యార్థులకు బెస్ట్ అవేలబుల్ స్కూల్ నందు ప్రవేశములు ప్రవేశపెట్టి ఆయా నియోజకవర్గాల పరిధిలో ఉన్న ప్రైవేట్ స్కూళ్లకు అనుబంధం చేసి దళిత నిరుపేద విద్యార్థులకు సీట్లు కేటాయించారని 2022-2023 విద్యా సంవత్సరములలో అంతకుముందు, ఇప్పుడు ఉన్నటువంటి విద్యార్థులకు ఈ పథకం వర్తించదు అంటూ రామగుండం నియోజకవర్గంలో ఉన్న విశ్వభారతి స్కూల్, వివిధ నియోజకవర్గాలు ఉన్న స్కూల్స్ , అన్ని ప్రభుత్వం నుంచి మాకు డబ్బులు రావడం లేదు కనుక బుక్స్, బెల్ట్, టై, బస్సు ఫీజు, మేము ఇవ్వము, మీరే కట్టుకోవాలని, యాజమాన్యము పిల్లల తల్లిదండ్రుల పైన ఒత్తిడి తీసుకురావడంతోపాటు మీరు అధికారులకు ఎవరికైనా చెప్పుకోండి అంటూ, పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు,ఈ సందర్భంగా మా దృష్టికి వచ్చిందని ఇన్ని సంవత్సరాల నుండి షెడ్యూల్ అభివృద్ధి కులాల శాఖ ద్వారా, బెస్ట్ అవైలబుల్ స్కూల్ ద్వారా ఎంపికై స్కూళ్లలో నిరుపేదలైన విద్యార్థి విద్యార్థులకు ఇప్పుడు మేము బుక్స్, టై, బెస్ట్, షూ, బస్ ఫీజు, మీరే కట్టుకోవాలి, అని అంటున్నారు కావున ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు అధికారులకు తెలియజేస్తున్నాము, స్కూల్ స్టార్ట్ అయ్యే తరుణం లో పిల్లల్ని ఈ విధంగా ఇబ్బంది పెట్టడం కరెక్ట్ కాదని, వారిని ఇప్పుడు ఫీజు కట్టమని అంటే ఎలా వారు కూలీ నాలి పని చేసుకొని బ్రతికే వాళ్ళు, షెడ్యూల్ కులాల ద్వారా ప్రభుత్వము సీటు కేటాయించింది అనే భరోసాతో ఉన్న దళిత కుటుంబాల్లో బాధ కలిగిందని ఈ పేద దళిత బడుగు బలహీన విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను, ప్రజా ప్రతినిధులను ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. న్యాయం చేయని పక్షాన రాబోయే రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో , పేరెంట్స్ కమిటీ నాయకులు ఉప్పులేటి శంకర్, భుష్పక గంగారం, జూల రవి, మహేందర్, శంకర్, రాజు మల్లేష్, జ్యోతి, శిరీష, అంజలి, మమత, పేరెంట్స్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే ఆలిండియా సమ్మెలో కార్మికులందరూ పాల్గొనండి

## లేబర్ కోడ్లను వ్యతిరేకించండి సిఐటియు జిల్లా అధ్యక్షులు పిలుపు



హనుమకొండ,23 జూన్ (క్రాంతి న్యూస్ ): కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను, వెనక్కి తీసుకోవాలని, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, జూలై 9న జరుగు అఖిల భారత సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తిప్పి కొట్టాలని, సిఐటియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య పిలుపునిచ్చారు... ఈరోజు జూన్ 23న హనుమకొండ సౌత్ మండల సిఐటియు కమిటీ సమావేశం 49వ డివిజన్ ప్రగతి నగర్ సాంమ్మయ్య అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం లో నిర్వహించడం జరిగింది... ఈ యొక్క సమావేశానికి టీ ఉప్పలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడడం జరిగింది... ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ, జూలై 9వ తేదీన జరిగే అఖిలభారత కార్మిక సమ్మెను అత్యంత జయప్రదంగా కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది. కార్మిక వర్గం అనేక సంవత్సరాలు, పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి, అనేక త్యాగాల ద్వారా సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక్క కలం పోటుతో మంద బలంతో రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మికులను బానిసలుగా మార్చే విధంగా మార్పులు చేసి కార్మిక వర్గ ద్రోహిగా నరేంద్ర మోడీ అని టి ఉప్పలయ్య విమర్శించారు.... అదే పార్లమెంటులో 2019లో అసంఘటిత కార్మికులకు ఒక రోజు కూలి 178 రూపాయలు ఉంటే సరిపోతుందని,నిస్సిగ్గుగా, నిర్లజ్జగా, పార్లమెంటులో ఆమోదించడం అంటే, ఒక కార్మిక వర్గ ద్రోహిగా, చరిత్రలో నిలిచిపోతారని టీ ఉప్పలయ్య తీవ్రంగా విమర్శించారు. ఒకరోజు కూలి కేవలం 178 రూపాయలతో కార్మికులు నాలుగురు, ఐదుగురు సభ్యులుగా ఉన్న కుటుంబాలు ఎలా బ్రతుకుతారని, ఏం తిని బ్రతకాలని, అలాంటప్పుడు ప్రధానమంత్రి కి, ఎంపీలకి మంత్రులకి ఎమ్మెల్యేలకి లక్షలకు లక్షలు జీతాలు ఎందుకు? అని నెలకు ఒక పదివేల తో బ్రతకొచ్చు కదా? అని ప్రశ్నించారు. ఈ విధంగా కార్మిక వర్గ ద్రోహానికి పాల్పడ్డందుకే, కార్మిక వ్యతిరేక విధానాలు, లేబర్ కోళ్లను తీసుకొచ్చినందుకే, పోయిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి 63 పార్లమెంటు సీట్లును ఓడగొట్టి, ఓట్లు, సీట్లు తగ్గించడం జరిగిందని, ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను ఉపసంహరించకుంటే, కార్మికులు ప్రజలు తలుచుకుంటే, రాబోయే కాలంలో నీ ప్రభుత్వాన్ని కూడా ఓడగోడతారని, ఆ రోజులు దగ్గర పడుతున్నాయని ఉప్పలయ్య విమర్శించారు. ఈ యొక్క కార్యక్రమంలో కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్, హనుమకొండ సౌత్ మండల సిఐటియు కార్యదర్శి ఆలకుంట యాకయ్య, శ్రీను ఆటో యూనియన్ నాయకులు. ఆలకుంట మల్లయ్య, సప్పిడి మనోహర్, దాసరి సమ్మయ్య, గోల్కొండ ఏసు, సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నీట్ మాక్ టెస్ట్‌లో ఫెయిలైందని కర్రతో దాడి.. కుమార్తె మృతి



ఇంటర్నెట్ డెస్క్ ,23 జూన్ (క్రాంతి న్యూస్ ): మహారాష్ట్రలో అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. నీట్ మాక్ టెస్ట్‌లో కుమార్తెకు తక్కువ మార్కులు వచ్చాయని ఓ తండ్రి ఘాతుకానికి తెగబడ్డాడు. విచక్షణ మరిచి చెక్క కర్రతో చితకబాదాడు. అనంతరం పట్టించుకోకపోవడంతో కుమార్తె ప్రాణాలు కోల్పోయింది. డాక్టర్ కావల్సిన కుమార్తె.. శవమైంది. ఈ విషాద ఘటన సాంగ్లి జిల్లాలో చోటుచేసుకుంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితుడ్ని అరెస్ట్ చేశారు.

ధోండిరామ్ భోసలే అనే వ్యక్తి మహారాష్ట్రలోని సాంగ్లి జిల్లాలోని ఒక పాఠశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నాడు. అతడి కుమార్తె(17) 12వ తరగతి చదువుతోంది. ఇంకోవైపు నీట్ కోచింగ్ తీసుకుంటోంది. అయితే కుమార్తెకు నీట్ మాక్ టెస్ట్‌లో తక్కువ మార్కులు వచ్చాయి. దీంతో ఆగ్రహంతో ఊగిపోయాడు. కోపంలో కుమార్తెను చెక్క కర్రతో నిర్దాక్షిణ్యంగా చితకబాదాడు. అనంతరం కుమార్తెను పట్టించుకోకుండా పాఠశాలలో జరుగుతున్న యోగా దినోత్సవ వేడుకలకు వెళ్లిపోయాడు. తిరిగి వచ్చేసరికి కుమార్తె ఇంట్లో అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని చూసి ఆస్పత్రికి తరలించాడు. కానీ అప్పటికే ఆమె చనిపోయినట్లుగా వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు.. బాలిక మృతికి కారణమైన తండ్రి, ప్రిన్సిపాల్ ధోండిరామ్ భోసలేను అరెస్ట్ చేసి జైలుకు పంపించారు.

# ఐ టి డి ఏ ముందు ధర్నా చేసిన ఏజెన్సీ గిరిజన నిరుద్యోగులు

**ప్రత్యేక ట్రైబల్ అడ్వైజర్ కమిటీ చేయాలి**

**100 % రిజర్వేషన్ కల్పించాలి**

**ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి**

**1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి**

**ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు జాదవ్ సుమేష్,దీపక్**



జైనూర్,23 జూన్ (క్రాంతి న్యూస్ ): ఉట్నూర్ ఐటీడీలో జరిగిన మహాధర్నకు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగుల సమస్యల గురించి మరియు జీవో నెంబర్ 3 గురించి యధావిధిగా కొనసాగించాలి. ఐ టి డి ఏ లో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో. ఏజెన్సీ ప్రాంతంలో నిరుద్యోగులు సమస్యలను పరిష్కరించాలి జీవో నెంబర్ 3 ని పునర్దించాలి అని. ఐటీడీఏ లో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి మర్యాదపూర్వకంగా ఐటిడిఎఫ్ఓ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏజెన్సీ ప్రాంతంలో నిరుద్యోగులు మరియు సిఆర్టి పోస్టులను వెంటనే ట్రైబల్ నిరుద్యోగులతోనే భర్తీ చేయాలని ఐటిడిఏ పిఓ కి కలవడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సి నిర్వహించి ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని. ఏజెన్సీ ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలలో విద్యాభివృద్ధికి %ూజమీూ% అనుభవజ్ఞులైన పి జి హెచ్ ఎం ని నిర్మించాలి అని1/70 చట్టాన్ని ఏజెన్సీ ప్రాంతంలో పకడ్బందీగా అమలు చేయాలి అని. ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూముల సమస్య మరియు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పలు సమస్యల పైన ఐటీడీఏ పీవోని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు జాదవ్ సుమేష్. పెందూర్ దీపక్. జలీల్ షాప్. మనోహర్ మాడవి. శివప్రసాద్. దీపక్ అత్రం తదితరులు నిరుద్యోగులు పాల్గొన్నారు.

# రైతు సదస్సు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




భద్రాద్రి కొత్తగూడెం,23 జూన్ (క్రాంతి న్యూస్ ): రైతు భరోసాలో భాగంగా రాష్ట్రంలోని వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా 9000 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం సచివాలయం వద్ద నిర్వహించే రైతు సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలో ని రైతు వేదికల నుండి రైతులు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు సదస్సులు ప్రత్యక్షంగా వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మంగళవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నాలుగు గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలన్నారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అయినదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి రైతు వేదిక వద్ద పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు వేదికల వద్ద హాజరైన రైతుల వివరాలను నమోదు చేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# విటమిన్ బి12 లోపంతో ఈ లక్షణాలు కనిపిస్తాయా ..? నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమే..




హెల్త్ న్యూస్ ,23 జూన్ (క్రాంతి న్యూస్ ): ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యకరమైన శరీరంలో విటమిన్లు, ఖనిజాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్లు సరైన మొత్తంలో ఉంటాయి. వీటిలో ఏవైనా తక్కువగా ఉంటే ఆరోగ్య పరిస్థితి దిగజారవచ్చు. ఇక, విటమిన్ బి12 (కోబాలమిన్) అనేది మన శరీరానికి చాలా ముఖ్యమైన విటమిన్. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తి, DNA సంశ్లేషణ, నాడీ వ్యవస్థ సరిగ్గా పనిచేయడానికి అవసరం. మన శరీరం విటమిన్ బి12ను సొంతంగా ఉత్పత్తి చేసుకోలేదు, కాబట్టి ఆహారం ద్వారా లేదా సప్లిమెంట్ల ద్వారా దీనిని తీసుకోవాలి. విటమిన్ బి12 లోపం ఉన్నప్పుడు, శరీరం కొన్ని సంకేతాలను చూపుతుంది. ఈ లక్షణాలు నెమ్మదిగా అభివృద్ధి చెందవచ్చు. తీవ్రమైనప్పుడు ప్రమాదకరంగా మారవచ్చు. శరీరంలో విటమిన్ బి12 లోపం ఉంటే కనిపించే లక్షణాలేంటో తెలుసుకుందాం.

### తీవ్రమైన అలసట, బలహీనత

విటమిన్ బి12 లోపం వల్ల ఎర్ర రక్త కణాల ఉత్పత్తి తగ్గిపోయి రక్తహీనత (మెగాలోబ్లాస్టిక్ అనీమియా) వస్తుంది. ఎర్ర రక్త కణాలు శరీరంలోని కణజాలాలకు ఆక్సిజన్‌ను తీసుకువెళ్తాయి. ఇవి తక్కువగా ఉండటం వల్ల కణజాలాలకు తగినంత ఆక్సిజన్ అందక అలసట, బలహీనత కలుగుతాయి. మీరు తగినంత నిద్రపోయినప్పటికీ రోజంతా అలసిపోయినట్లు అనిపిస్తే, ఇది ఒక సంకేతం కావచ్చు. అంతేకాకుండా చిన్న చిన్న పనులకే అలసిపోయినట్టు భావిస్తే అది కూడా విటమిన్ బి12 సంకేతం కావచ్చు. ఈ లక్షణం తరచుగా కనిపిస్తే వెంటనే వైద్యుణ్ని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

### నాడీ సంబంధిత సమస్యలు

విటమిన్ బి12 నాడీ వ్యవస్థ ఆరోగ్యానికి చాలా ముఖ్యం. లోపం వల్ల నరాలు దెబ్బతినే అవకాశం ఉంది. చేతులు, కాళ్ళలో తిమ్మిర్లు లేదా జలదరింపు, నడవడంలో ఇబ్బంది లేదా సమతుల్యత కోల్పోవడం, కండరాల బలహీనత వంటి సమస్యలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు తరచుగా కనిపిస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించి తగిన సలహా తీసుకోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

### జ్ఞాపకశక్తి , అభిజ్ఞా సమస్యలు

విటమిన్ బి12 మెదడు పనితీరులో కీలక పాత్ర పోషిస్తుంది. దీని లోపం ఉంటే మతిమరుపు ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వృద్ధులలో ఇది వయస్సు సంబంధిత సమస్యగా భావించినప్పటికీ, విటమిన్ బి12 లోపం వల్ల కూడా కావచ్చు. గందరగోళం లేదా ఏకాగ్రత లోపం ఆలోచనలో స్పష్టత లేకపోవడం, దృష్టి పెట్టడంలో ఇబ్బంది వంటి సమస్యలు కూడా ఎదుర్కోవచ్చు. విటమిన్ బి12 లోపం ఉంటే డిప్రెషన్, చిరాకు, ఆందోళన వంటి మానసిక సమస్యలు తలెత్తవచ్చు. తీవ్రమైన సందర్భాల్లో చిత్తవైకల్యం కూడా రావచ్చు.

### నోటి, నాలుక సమస్యలు

శరీరంలో విటమిన్ బి12 లోపం ఉంటే ఈ లక్షణాలు తరచుగా కనిపిస్తాయి. నాలుక మృదువుగా, ఎర్రగా, వాచినట్లు అనిపిస్తుంది. కొందరికి మంట కూడా ఉంటుంది. నోటిలో తరచుగా పుండ్లు రావడం, బొబ్బలు కనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు తరుచుగా కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు.

### చర్మ, జుట్టు సమస్యలు

రక్తహీనత కారణంగా చర్మం పాలిపోయినట్లు లేదా కొద్దిగా పసుపు రంగులోకి మారవచ్చు. జుట్టు రాలడం లేదా అకాలంగా బూడిద రంగులోకి మారడం వంటివి కూడా కొన్ని సందర్భాల్లో బి12 లోపంతో ముడిపడి ఉండవచ్చు. పొడి చర్మం కూడా విటమిన్ బి12 లోపానికి సంకేతం కావచ్చు. ఇలాంటి సమయాల్లో డాక్టర్‌ని సంప్రదించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

### ఈ లక్షణాలు కూడా కనిపిస్తాయి

ఎర్ర రక్త కణాలు తక్కువగా ఉండటం వల్ల శరీర కణజాలాలకు ఆక్సిజన్ తగినంతగా అందదు. దీనివల్ల గుండె ఎక్కువ పని చేసి ఆక్సిజన్‌ను పంప్ చేయాల్సి వస్తుంది. ఇది శ్వాస ఆడకపోవడం, గుండె దడకు దారితీస్తుంది.

వికారం, వాంతులు, జీర్ణ సమస్యలు, ఆకలి తగ్గడం వల్ల బరువు తగ్గవచ్చు.

### విటమిన్ బి12 లోపం వచ్చే ప్రమాదం ఎవరికి ఎక్కువ?

శాకాహారులు/వీగన్స్: విటమిన్ బి12 ఎక్కువగా జంతు ఉత్పత్తులలో మాంసం, చేపలు, గుడ్లు, పాల ఉత్పత్తుల్లో లభిస్తుంది. కాబట్టి శాకాహారులు, వీగన్లు లోపానికి గురయ్యే ప్రమాదం ఎక్కువ.

వృద్ధులు: వయసు పెరిగే కొద్దీ ఆహారం నుంచి విటమిన్ బి12ను గ్రహించే సామర్థ్యం తగ్గుతుంది.

జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు: క్రోన్'స్ వ్యాధి, సెలియాక్ వ్యాధి, అట్రోఫిక్ గాస్ట్రైటిస్ వంటివి విటమిన్ బి12 శోషణను అడ్డుకుంటాయి.

బరువు తగ్గించే శస్త్రచికిత్స చేయించుకున్నవారు: ఈ శస్త్రచికిత్సలు బి12 శోషణను ప్రభావితం చేస్తాయి.

కొన్ని మందులు వాడేవారు: మెట్‌ఫార్మిన్ (మధుమేహానికి), ప్రోటాన్ పంప్ ఇన్హిబిటర్లు (యాసిడ్ రిఫ్లక్స్ తగ్గించడానికి) వంటి మందులు బి12 శోషణను అడ్డుకోవచ్చు.

# పచ్చి బఠానీలను లైట్ తీసుకోకండి..



హెల్త్ న్యూస్ ,23 జూన్ (క్రాంతి న్యూస్ ):పచ్చి బఠానీలను చాలా మంది పలు రకాల వంటకాల్లో వేస్తుంటారు. ఎక్కువగా మసాలా వంటకాల్లో వీటిని ఉపయోగిస్తారు. అయితే వీటిని చాలా మంది చాలా తేలిగ్గా తీసుకుంటారు. కానీ పోషకాహార నిపుణులు మాత్రం దీన్ని సూపర్ ఫుడ్ అని చెబుతున్నారు. ఎందుకంటే పచ్చి బఠానీల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి కాబట్టి. పచ్చి బఠానీలను తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని అంటున్నారు. వీటిల్లో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. అలాగే విటమిన్ కె ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయం చేస్తుంది. ఈ విటమిన్ పచ్చి బఠానీల ద్వారా మనకు కావల్సినంత లభిస్తుంది.

### కంటి ఆరోగ్యానికి..

పచ్చి బఠానీల్లో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలు రాకుండా రక్షిస్తుంది. వీటిల్లో అధికంగా ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పచ్చి బఠానీల్లో అనేక రకాల బి విటమిన్లు కూడా ఉంటాయి. ప్రధానంగా థయామిన్, నియాసిన్, ఫోలేట్ వంటి విటమిన్లు ఉంటాయి. ఇవి మన శరీర మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. పచ్చి బఠానీల్లో మాంగనీస్, మెగ్నిషియం, ఫాస్పరస్, ఐరన్, జింక్, పొటాషియం వంటి మినరల్స్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవన్నీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి.

### నాన్ వెజ్ తినలేకపోతే..

నాన్ వెజ్ తినలేని వారికి పచ్చి బఠానీలు మంచి ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే వీటిల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు ఉంటాయి. ఇవి శాకాహారులకు కావల్సిన ప్రోటీన్లను అందిస్తాయి. ఒక కప్పు పచ్చి బఠానీలను ఉడకబెట్టి తింటే సుమారుగా 9 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. ఇది చికెన్, మటన్ ద్వారా లభించే ప్రోటీన్లకు సమానం. కనుక నాన్ వెజ్ తినని వారు పచ్చి బఠానీలను తింటే ప్రోటీన్లను పొంది తద్వారా శక్తివంతంగా మారవచ్చు. పచ్చి బఠానీల్లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఒక కప్పు ఉడకబెట్టిన పచ్చి బఠానీలను తింటే సుమారుగా 8 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

### గుండె ఆరోగ్యానికి..

పచ్చి బఠానీల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువగా ఉంటుంది. కనుక వీటిని తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా వీటిలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు పచ్చి బఠానీలను తింటే మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్ ఎల్లప్పుడూ అదుపులో ఉంటాయి. పచ్చి బఠానీలను తినడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా సైతం మెరుగు పడుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. పచ్చి బఠానీల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా పచ్చి బఠానీలతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

క్రీడలు
epaper.krtvnews.com

## అతడిపై నమ్మకం లేనపుడు.. ఎందుకు ఎంపిక చేశారు?: భారత మాజీ క్రికెటర్

స్పోర్ట్స్ న్యూస్ ,23 జూన్ (క్రాంతి న్యూస్ ): టీమిండియా నాయకత్వ బృందం తీరుపై భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా విమర్శలు గుప్పించాడు. ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో శార్దూల్ ఠాకూర్ పట్ల యాజమాన్యం వ్యవహరించిన తీరు సరికాదన్నాడు. అతడి సేవలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోనపుడు తుది జట్టులోకి ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించాడు



**మొదటి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు**

కాగా టెండుల్కర్-ఆండర్సన్ ట్రోఫీ లో భాగంగా ఐదు టెస్టులు ఆడేందుకు భారత జట్టు ఇంగ్లండ్‌లో పర్యటిస్తోంది. ఈ క్రమంలో ఇరుజట్ల మధ్య లీడ్స్ వేదికగా శుక్రవారం తొలి టెస్టు మొదలైంది. హెడింగ్లీ మైదానంలో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా.. మొదటి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసి ఆలౌట్ అయింది.

భారత బ్యాటర్లలో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (101), కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (147), వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ (134) శతకాలతో రాణించారు. ఈ క్రమంలో ఆతిథ్య ఇంగ్లండ్ సైతం భారత్‌కు దీటుగా బదులిచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు సాధించింది.

**బుమ్రాకు ఐదు వికెట్లు**

ఓపెనర్ బెన్ డకెట్ హాఫ్ సెంచరీ(62) చేయగా.. వన్‌డౌన్ బ్యాటర్ ఓలీ పోప్ (106) శతక్కొట్టాడు. మిగతా వాళ్లలో హ్యారీ బ్రూక్ (99) రాణించాడు. ఇక ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా 24.4 ఓవర్లు బౌల్ చేసి ఐదు వికెట్లతో చెలరేగగా.. ప్రసిద్ కృష్ణ 20 ఓవర్లు వేసి మూడు, మహ్మద్ సిరాజ్ 27 ఓవర్లు బౌల్ చేసి రెండు వికెట్లు దక్కించుకున్నారు.

ఇక స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 23 ఓవర్లు బౌలింగ్ చేసినా వికెట్ తీయలేకపోయాడు. అయితే, ఈ ఇన్నింగ్స్‌లో సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌కు మాత్రం కేవలం ఆరు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసే అవకాశం లభించింది. కేవలం ఆరు ఓవర్లలోనే అతడు 38 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ తర్వాత కెప్టెన్ శుబ్‌మన్ గిల్ మళ్లీ శార్దూల్ చేతికి బంతిని ఇవ్వలేదు.

**నమ్మకం లేనపుడు జట్టులో ఎందుకు?**

ఈ విషయం గురించి మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా స్పందిస్తూ.. గిల్ తీరును ప్రశ్నించాడు. “శార్దూల్ ఠాకూర్ సేవలను పూర్తి స్థాయిలో ఎందుకు వినియోగించుకోలేదు. అతడిని తుదిజట్టుకు ఎంపిక చేశారు. కొన్ని ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం ఇచ్చారు.

అయితే, అతడు ధారాళంగానే పరుగులు సమర్పించుకున్నాడు. అయినప్పటికీ అతడికి లాంగ్ స్పెల్స్ వేసే అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేది. జట్టులోని ప్రతి బౌలర్ దాదాపు 20 ఓవర్లకు పైగానే బౌల్ చేశారు. కానీ శార్దూల్ మాత్రం సింగిల్ డిజిట్ వద్దే ఆగిపోయాడు.

మొదటిసారి, రెండోసారి కొత్త బంతి పాతబడిన తర్వాత కూడా అతడికి ఛాన్స్ రాలేదు. నాయకత్వ బృందం అతడిపై నమ్మకం ఉంచలేదు. మరి అలాంటపుడు అతడిని ఎందుకు ఎంపిక చేసినట్లు?” అని ఆకాశ్ చోప్రా టీమిండియా యాజమాన్యం తీరును విమర్శించాడు.

కాగా ఓవరల్‌గా 100.4 ఓవర్లు బౌలింగ్ చేసి.. మూడోరోజు ఆటలో భాగంగా 465 పరుగులకు ఇంగ్లండ్‌ను ఆలౌట్ చేసింది. అనంతరం.. ఆరు పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన గిల్ సేన.. ఆదివారం నాటి ఆట పూర్తయ్యేసరికి 23.5 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది.

## ఎన్నో సెంచరీలు మిస్సయ్యాను: సౌరవ్ గంగూలీ

స్పోర్ట్స్ న్యూస్ ,23 జూన్ (క్రాంతి న్యూస్ ):టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ.. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మనోగతాన్ని వివరించారు. తన కెరీర్‌లో ఎన్నో సెంచరీలను చేసే అవకాశాలను మిస్ అయినట్లు పేర్కొన్నారు. వాస్తవానికి అంతర్జాతీయ క్రికెట్‌లో గంగూలీ 38 సెంచరీలు చేశారు. కానీ మరికొన్ని సెంచరీలు చేసే అవకాశాన్ని కోల్పోయినట్లు తెలిపారు. ఎడమ చేతి బ్యాటర్ గంగూలీ.. టెస్టులు, వన్డేల్లో కలిపి మొత్తం 18575 రన్స్ చేశారు. అతను 311 వన్డేలు, 113 టెస్టులు ఆడారు. అయితే వీటిల్లో పలు సందర్భాల్లో సెంచరీలు చేసే అవకాశాన్ని చేజార్చుకున్నట్లు చెప్పారు. మీరేదైనా విషయం గురించి చింతిస్తున్నారా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ గంగూలీ ఈ వ్యాఖ్యలు చేశారు.



ఎన్నో సెంచరీలు మిస్సయ్యానని, వాస్తవానికి మరిన్ని సెంచరీలు చేయాల్సి ఉందని, ఎన్నోసార్లు 90, 80 రన్స్ స్కోర్ చేసినట్లు తెలిపారు. క్రికెట్ గణాంకాల ప్రకారం సుమారు 30 సార్లు సెంచరీకి చేరువలో గంగూలీ ఔటైనట్లు తెలుస్తోంది. ఒకవేళ గంగూలీ ఆ ఇన్నింగ్స్‌లను సెంచరీలుగా మలిస్తే, అప్పుడు అతను 50 సెంచరీల మైలురాయిని దాటేవాడు. ఒంటరిగా ఉన్న సమయంలో.. బ్యాటింగ్ వీడియోలను చూస్తుంటానని, తన భార్య సారా లండన్‌లో ఉంటుందని, ఆమెకు దూరంగా ఉన్న సమయంలో ఆ వీడియోలు చూస్తానని, యూట్యూబ్‌కు వెళ్లి వీడియోలు చూస్తానని, 70ల్లో ఔట్ అవ్వగానే .. సెంచరీ చేయాల్సి ఉండే అన్న భావన వస్తుందన్నాడు. కానీ గతాన్ని మార్చలేమన్నారు.

వన్డేల్లో గంగూలీ మొత్తం 72 హాఫ్ సెంచరీలు చేశారు. ఇక టెస్టుల్లో 35 అర్ధశతకాలు సాధించారు. కెప్టెన్‌గా కొన్ని సందర్భాల్లో కీలకమైన ఆటగాళ్లను డ్రాప్ చేయడం పెద్ద సమస్య అన్నారు. పరిస్థితులకు తగినట్లు ఆ నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చేదని, అనిల్ కుంబ్లే గొప్ప బౌలర్ కానీ, పరిస్థితుల వల్ల అతన్ని పలుమార్లు తప్పించాల్సి వచ్చిందన్నారు. తనకు ఆస్ట్రేలియా ఫెవరేట్ ప్రత్యర్థి జట్టు అని, గ్లెన్ మెక్‌గ్రాత్ చాలా ప్రమాదకర బౌలర్ అన్నారు.

## బుమ్రా.. కోహినూర్‌లా విలువైన వాడు: దినేశ్ కార్తీక్

స్పోర్ట్స్ న్యూస్ ,23 జూన్ (క్రాంతి న్యూస్ ):టీమ్ఇండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ .. జస్ప్రీత్ బుమ్రాపై ప్రశంసల వర్షం కురిపించాడు. లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మొదటి టెస్ట్‌మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఈనేపథ్యంలో బుమ్రా.. కోహినూర్‌లా విలువైనవాడని కొనియాడాడు. ఫార్మాట్లకు అతీతంగా బుమ్రా మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు, బౌలింగ్‌లో నిలకడ గురించి ప్రస్తావించాడు. అలాగే టెస్ట్ క్రికెట్‌లో 200 కంటే ఎక్కువ వికెట్లు తీసుకున్న బౌలర్లందరి కంటే బుమ్రా యావరేజ్ బాగుంటుందని ప్రశంసించాడు.

‘బుమ్రా కోహినూర్‌లా విలువైనవాడు. అన్ని ఫార్మాట్లలో అతడి ప్రాముఖ్యం ఏంటో జనాలు ఇప్పటికే గుర్తించి ఉంటారు. ఏ ఫార్మాట్ అయినా… ఏ బంతి అయినా అతడు తన సత్తా చాటుతాడు. అన్నింటి కంటే ముఖ్యంగా బుమ్రా ముందుగానే బ్యాటర్ మనసును చదివేస్తాడు. తర్వాత ఏ షాట్ ఆడబోతున్నాడో.. ఊహించి దానికి అనుగుణంగా తన బంతులను సంధిస్తాడు. టెస్ట్ క్రికెట్‌లో 200కు పైగా వికెట్లు తీసుకున్న బౌలర్లందరి కన్నా జస్ప్రీత్ బుమ్రాకే మంచి యావరేజ్ ఉంది. అతడు ఎంత ప్రత్యేకమో ఇదే మనకు చెబుతుంది’ అని దినేశ్ కార్తీక్ ఓ క్రీడా ఛానల్‌తో అన్నాడు.

తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 465 పరుగులకు ఆలౌట్ అయింది. బుమ్రా 82 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో అతడికిది 14వ, విదేశాల్లో 12వ అయిదో వికెట్ ప్రదర్శన. ఇతర సీమర్ల నుంచి మద్దతు లేని దశలో, అలాగే ఫీల్డర్లు క్యాచ్‌లు వదిలేసిన తరుణంలోనూ బుమ్రా ఈ మ్యాచ్‌లో అయిదు వికెట్ల ప్రదర్శన చేయడం నిజంగా అద్భుతం. లీడ్‌లోకి వెళ్లకుండా ఇంగ్లాండ్‌ను ఆలౌట్




చేయడంలోనూ బుమ్రా కీలకపాత్ర పోషించాడు. బౌలింగ్‌లో అతడి టెస్ట్ సగటు 19.3. ఈ ఫార్మాట్ చరిత్రలో 200 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన 86 మంది బౌలర్లలో ఇదే అత్యుత్తమం.

KR TV క్రాంతి
మంగళవారం 24 జూన్ 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com

# క్షమాపణలు మాత్రమే

## చెప్పగలను: దర్శకుడు మణిరత్నం



తన దర్శకత్వంలో వచ్చిన 'థగ్ లైఫ్' ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయిందన్నారు దర్శకుడు మణిరత్నం . ఈ విషయంలో ఆడియన్స్‌కు క్షమాపణలు చెప్పారు. ప్రేక్షకులు మరో క్లాసిక్‌ను ఆశించారని అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో 'థగ్ లైఫ్' ఫలితంపై స్పందించారు.

“మా ఇద్దరి నుంచి మరో 'నాయకుడు'ను ఆశించిన వారికి నేను చెప్పగలిగేది ఒక్కటే. మమ్మల్ని క్షమించండి. ఆ సినిమా కంటే తక్కువ దాన్ని చేయడం మా ఉద్దేశం కాదు. అలాంటి ఆలోచన మాకెప్పుడూ లేదు. అలా ఎలా చేయాలనుకుంటాం. మేం పూర్తిగా భిన్నమైనదాన్ని అందించాలనుకున్నాం. ఎక్కువ అంచనా వేయడంతో మేం అనుకోని ఫలితాన్ని అందుకున్నాం. మేము అందించిన దానికంటే ఆడియన్స్ భిన్నంగా కోరుకున్నారని అర్థం చేసుకున్నా” అని మణిరత్నం అన్నారు. ప్రస్తుతం ఆయన తన తర్వాత సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఒక పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌తో వచ్చేందుకు సిద్ధమయ్యారు. దీనికి సంబంధించిన పనులు కూడా ప్రారంభించారు.

కమల్ హాసన్– మణిరత్నం ఈ కాంబినేషన్‌కు ఎంతో ప్రత్యేకత ఉంది. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' అప్పట్లో సంచలనం సృష్టించింది. దాదాపు 37 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన చిత్రమే 'థగ్ లైఫ్'. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. జూన్ 5న విడుదలైన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విఫలమైంది.

# రెండోసారి ఆ డైరెక్టర్ తో



కథానాయకుడు నాని ప్రస్తుతం 'ది ప్యారడైజ్' సినిమాతో సెట్స్‌పై బిజీగా గడుపుతున్నారు. దీని తర్వాత సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయాల్సి ఉంది. అయితే ఇప్పుడీ రెండూ ఇంకా పూర్తి కాకుండానే ఆయన మరో చిత్రానికి పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. 'హాయ్ నాన్న'తో తొలి అడుగులోనే ప్రేక్షకుల్ని మెప్పించిన దర్శకుడు శౌర్యువ్‌తో నాని మరోసారి చేతులు కలపనున్నారని సమాచారం. వీళ్లిద్దరి కాంబోలో రూపొందనున్న ఈ కొత్త సినిమా పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో బలమైన భావోద్వేగాలు నిండిన యాక్షన్ కథతో రూపొందనున్నట్లు తెలిసింది . సుజిత్ సినిమా పూర్తికాగానే ఈ ప్రాజెక్ట్ కార్యరూపంలోకి రానున్నట్లు తెలుస్తోంది. నిర్మాణ సంస్థతో పాటు ఇతర అంశాలపై త్వరలో స్పష్టత రానుంది.



# తెరవెనక ప్రపంచమే ఇష్టం

మాస్ పాటతో మురిపించేందుకు సిద్ధం అంటోంది మాళవిక మోహనన్ . ఈ మాట ఇతర కథానాయికలు చెప్పడం వేరు, మాళవిక చెప్పడం వేరు. సామాజిక మాధ్యమాల్లో ఆమె పంచుకునే ఫొటోలు కుర్రకారుని ఎంతగానో ఆకర్షిస్తుంటాయి. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఈమె ఫ్యాషన్‌కి కేరాఫ్‌గా నిలుస్తోంది. ఘాటు ఘాటుగా ఫొటోలకి పోజులిస్తూ ఊరిస్తుంటుంది. అలాంటి మాళవిక మాస్ పాటలో కనిపిస్తానంటే కుర్రకారు ఆత్రుతగా ఎదురు చూడకుండా ఉంటారా? ప్రభాస్‌తో కలిసి నటిస్తున్న 'రాజాసాబ్' సినిమాలోనే మాస్ పాటతో సందడి చేస్తానని ఇటీవల చెప్పిందీమె. అన్నట్టు ఈమెకి తెలుగులో ఇదే తొలి చిత్రం. అందంతో కట్టిపడేస్తున్న ఈమె అనుకోకుండానే కెమెరా ముందుకొచ్చిందట. తెరముందు కనిపించడం కంటే, నాకు తెరవెనక ప్రపంచమే ఇష్టమని... అన్నీ అనుకున్నట్టు జరిగి ఉంటే తాను దర్శకురాలినో లేదంటే ఛాయాగ్రాహకురాలినో అయ్యేదాన్నని చెబుతోంది. ఓ దశలో ఎడిటింగ్ విభాగంలోకి వెళ్లాలని కూడా అనుకుందట. ఈమె తండ్రి కె.యు.మోహనన్ ప్రముఖ ఛాయాగ్రాహకుడు. తండ్రి అడుగు జాడల్లో నడవాలనుకున్న మాళవికని, ఆమె అందమే కెమెరా ముందుకు తీసుకొచ్చింది.

# నవ్విస్తూనే.. ఏడిపిస్తుంది..

## ఆమిర్ సినిమాపై మహేశ్ ప్రశంసలు




ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'సితారే జమీన్ పర్'. ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా అందరి హృదయాలను కదిలించేస్తోంది. ఇప్పటికే నెట్టింట ప్రశంసలు అందుకున్న ఈ సినిమాకు మహేశ్ బాబు కూడా ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. “అద్భుతమైన సినిమా. ఆమిర్ ఖాన్ ఇతర క్లాసిక్ సినిమాల్లాగానే 'సితారే జమీన్ పర్' కూడా మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది, చప్పట్లు కొట్టేలా చేస్తుంది. 'సితారే జమీన్ పర్' చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు” అంటూ చిత్రబృందాన్ని అభినందించారు.

ఈనెల 20న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'సితారే జమీన్ పర్' సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరి మనసులను దోచుకుంటోంది. విడుదలకు ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రదర్శనల్లోనే పలువురు ప్రముఖులు దీనిపై ప్రశంసలు కురిపించారు. క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్, బాలీవుడ్ హీరో షారుక్‌ఖాన్, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి దీనిపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా సమాజంలో మార్పు తీసుకురాగలదని అభిప్రాయం వ్యక్తంచేశారు. మానసిక దివ్యాంగులను ఎవరూ తక్కువ చేసి చూడకూడదనే సందేశాత్మక చిత్రమిదన్నారు.

'తారే జమీన్ పర్'కు సీక్వెల్‌గా వచ్చిన చిత్రమిది . మానసికంగా సవాళ్లు ఎదుర్కొంటున్న వాళ్లకు ఓ కోచ్ బాస్కెట్ బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చి, వాళ్లను మేటి ఆటగాళ్లుగా తీర్చిదిద్దే ఇతివృత్తంగా రూపొందింది. ఆమిర్‌ఖాన్ ఇందులో కోచ్‌గా కనిపించి సినీప్రియులను ఆకట్టుకుంటున్నారు.

“తల్లిదండ్రులు తప్పకుండా చూడాల్సిన సినిమా 'యుఫోరియా' . ఇది అందరిపై ఎంతో ప్రభావం చూపిస్తుందని నమ్ముతున్నా” అన్నారు నటి భూమిక . ఆమె ప్రధాన పాత్రధారిగా నటించిన ఈ చిత్రాన్ని గుణశేఖర్ తెరకెక్కించారు. రాగిణి గుణ సమర్పణలో నీలిమ గుణ నిర్మించారు. విఘ్నేశ్ గవిరెడ్డి హీరోగా నటించారు. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రంలోని “రామ రామ..” అంటూ సాగే గీతాన్ని హైదరాబాద్‌లో ఇటీవల విడుదల చేశారు. ఈ పాటకు కాలభైరవ స్వరాలు సమకూర్చగా.. చైతన్య ప్రసాద్ సాహిత్యమందించారు. ఈ సందర్భంగా నటి భూమిక మాట్లాడుతూ.. “ఇది నా మనసుకు చాలా దగ్గరైన సినిమా. నాకు పదకొండేళ్ల కొడుకున్నాడు. ఈ చిత్ర సెట్స్‌లో విఘ్నేశ్‌తో ఉన్నప్పుడు మా అబ్బాయితో ఉన్నట్లే అనిపించింది” అన్నారు. “ప్రేక్షకుల సమయానికి, డబ్బుకు విలువిచ్చే చిత్రమిది. కచ్చితంగా అందరూ చూడాల్సిన సినిమా ఇది” అన్నారు హీరో విఘ్నేశ్.



### ప్రేక్షకుల సమయానికి.. డబ్బుకు విలువిచ్చే చిత్రమిది

దర్శకుడు గుణశేఖర్ మాట్లాడుతూ.. “నాతో పాటు రాగిణి, నీలిమ, యుక్త కలిసి ఈ చిత్రాన్ని రూపొందించాం. ఇది కుటుంబ సమేతంగా చూడదగ్గట్లుగా ఉంటుంది. అలాగే అందరికీ కనెక్ట్ అయ్యే మంచి సందేశం కూడా ఉంది. ఈ సినిమాతో దాదాపు 20మంది కొత్తవాళ్లు తెరకు పరిచయం కానున్నారు” అన్నారు. ఈ కార్యక్రమంలో నీలిమ గుణ, ప్రవీణ్ పూడి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com